teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151
తీన్మార్
నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

టిజిపీఎస్సి చైర్మన్ భర్తీకి నోటిఫికేషన్ విడుదల

TELANGANA STATE PUBLIC SERVICE COMMISSION

హైదరాబాద్, నవంబర్ 11 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ నియామకానికి సోమవారం సాయంత్రం విడుదలైంది. నవంబర్ 20న సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకొనేందుకు అవకాశం కల్పించారు. అర్హులైన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. టీజీపీఎస్సీ ప్రస్తుత చైర్మన్ మహేందర్ రెడ్డి పదవీకాలం ఈ ఏడాది డిసెంబర్ 3వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో టీజీపీఎస్సీ నూతన చైర్మన్ కోసం ప్రభుత్వం కొత్తగా నోటిఫికేషన్ విడుదల చేసింది.

ములుగు | సంపుటి : 03 | సంచిక : 196 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 12 నవంబర్ 2024 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

ఇబ్బంది పెట్టే వ్యాపారులపై ఎస్మా చర్యలకు ఆదేశాలు

అన్నదాతల ఆందోళనలపై స్పందించిన సిఎం రేవంత్

ధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరిగేలా కలెక్టర్లు ఆదేశాలు

తెలంగాణలో అన్నదాతల పరిస్థితి దయనీయంగా మారింది. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకుందామంటే మిల్లర్లు కొర్రీలు పెడుతున్నారని మండిపడుతున్నారు రైతులు. సిండికేట్‌గా ఏర్పడి తేమశాతం పేరుతో కోత విధిస్తున్నారన్నారు. తరుగు పేరుతో దోపిడీ చేస్తున్నారని వాపోతున్నారు.

హైదరాబాద్, నవంబర్ 11 (తీన్మార్ న్యూస్): ఈ క్రమంలో ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనాలంటూ పలు జిల్లాల్లో అన్నదాతలు ఆందోళన బాట పట్టారు. మిల్లుల ఎదుట రైతులు ధర్నాకు దిగారు. మిల్లర్లు సిండికేట్‌గా ఏర్పడి అన్యాయం చేస్తున్నారని, తేమశాతం, తరుగు పేరుతో దోపిడీ చేస్తున్నారని ఇలా అయితే ఎలా అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్నదాతల ఆందోళనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ధాన్యం కొనుగోళ్ల

మిగతా 2 లో

రైతు భరోసా అమలుకు సర్కార్ చర్యలు

దశలవారీగా అమలుకు యోచన

ఒక ఎకరాతో ప్రారంభించి డిసెంబర్ నాటికి పూర్తి

తెలంగాణ బ్యూరో, నవంబర్ 11 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రైతులకు ప్రభుత్వ తీపి కబురు. రైతు భరోసా ఇంకెప్పుడూ అంటూ ఎదురు చూస్తున్న రైతుల నిరీక్షణకు తెరపడనుంది. రైతులకు శుభవార్త అందించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. దాదాపు 22 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రుణాలు మాఫీ చేసినట్టు తెలిపిన ప్రభుత్వం త్వరలో మరో రూ.13 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేస్తామని పేర్కొంది. అయితే గత ప్రభుత్వ హయాంలో కొనసాగిన రైతు బంధును కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాగా మార్చింది. గత ప్రభుత్వం

మిగతా 2 లో



దేశ యువత సామర్థ్యానికి ఆశ్చర్యపోతోన్న ప్రపంచం

భారత దేశ ప్రధాని నరేంద్ర మోదీ

న్యూ ఢిల్లీ, నవంబర్ 11 (తీన్మార్ న్యూస్): భారతీయ యువత సామర్థ్యానికి ప్రపంచం మొత్తం ఆకర్షితులవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. నేడు, చాలా మంది ప్రపంచ నాయకులు భారతీయ యువత, నైపుణ్యం కలిగిన మానవశక్తి తమ దేశాల్లో పని చేయాలని ఆశిస్తున్నారని ఆయన అన్నారు. గుజరాత్‌లోని

మిగతా 2 లో

మెట్రోఎక్స్‌ప్రెస్ పాస్‌తో ఏసీ బస్సుల్లో 10 శాతం రాయితీ

ఇతర రాష్ట్రాలకు వెళ్లే ఏసీ బస్సుల్లో సైతం వర్తింపు

టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ వెల్లడి

.. వివరాలు 2లో

వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీం కోర్టు

ఇతర పార్టీలకు లేని సమస్య.. మీకు మాత్రమే ఉందా..

ఉప ఎన్నికలపై జోక్యం చేసుకునేందుకు వ్యవధి లేదు

న్యూ ఢిల్లీ, నవంబర్ 11 (తీన్మార్ న్యూస్): బుధవారం (13న) జరగనున్న బీహార్ ఉప ఎన్నికలను వాయిదా వేయాలని కోరుతూ రాజకీయ నేతగా మారిన రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు సోమవారం కొట్టివేసింది. ఉప ఎన్నికల కార్యక్రమంలో జోక్యం చేసుకునేందుకు వ్యవధి లేదని, ఇప్పటికే ఆలస్యం

మిగతా 2 లో

రాష్ట్రంలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

తాజాగా బదిలీ అయిన 13 మంది ఐఏఎస్ ఆఫీసర్లు

ఈ మేరకు సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ

2

సుప్రీంకోర్టు 51వ చీఫ్ జస్టిస్‌గా సంజీవ్ ఖన్నా

ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

న్యూ ఢిల్లీ, నవంబర్ 11 (తీన్మార్ న్యూస్): సుప్రీంకోర్టు 51వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో ఉదయం 10 గంటలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవీ కాలం నిన్నటితో ముగిసిన విషయం తెలిసిందే. దీంతో తదుపరి సీజేఐగా సంజీవ్ ఖన్నా సోమవారం ప్రమాణ స్వీకారం

మిగతా 2 లో

రోడ్లపై గుంతలను పూడ్చేందుకు అధునాతన మేషణరీలు

సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

.. వివరాలు 2లో

సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్రానికి కేటీఆర్ ఫిర్యాదు

అమృత్ పథకం టెండర్లో అవకతవకలంటూ ఆరోపనలు

కేటీఆర్ ఫిర్యాదుకు, కేంద్రం ఎలా స్పందిస్తుంది..?

బీఆర్ఎస్ అగ్రనేత కేటీఆర్ అన్నంత పని చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతిపై పోరాటం చేస్తామని, వారి నిజ స్వరూపాన్ని కేంద్రం ముందు పెడతామన్న కేటీఆర్ సోమవారం ఢిల్లీకి వెళ్లారు. రేవంత్ అవినీతి, అక్రమాలపై కేటీఆర్ కేంద్రానికి ఫిర్యాదు చేశారు.

తెలంగాణ బ్యూరో, నవంబర్ 11 (తీన్మార్ న్యూస్): అమృత్ పథకం టెండర్లలో తన బావమరిది సృజన్ రెడ్డికి లాభం చేకూర్చేలా సీఎం రేవంత్ రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని గతంలోనే కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ దృష్టికి బీఆర్ఎస్ తీసుకెళ్లింది. తాజాగా ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రి ఖట్టర్ ను నేరుగా కలిసి కేటీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ నేతల బృందం సీఎం రేవంత్ రెడ్డిపై

మిగతా 2 లో

ఎస్సీ గురుకులాల్లో 10వ జోనల్ స్పోర్ట్స్ మీట్

4రోజులు.. 241 ఇనిస్టిట్యూషన్స్ లో 11 క్రీడల్లో పోటీలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము
గిరిజన సంక్షేమ
గురుకుల పాఠశాల,కళాశాల

.. వివరాలు 2లో

Integrated residential school
Government of Telangana

ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణ టెండర్లకు ఆర్అండ్బీ కసరత్తు

తొలిదశలో కొడంగల్, మధిర సహా 28

రెండు ప్రాంతాల్లో పర్యటించిన ఆర్కిటెక్ట్ ప్రతినిధులు

త్వరలో డిజైన్, బడ్జెట్ ప్రతిపాదనలు అందజేత

హైదరాబాద్, నవంబర్ 11 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణానికి ఈ నెలలోనే టెండర్లు పిలిచేందుకు ఆర్ అండ్ బీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. డిజైన్లు, భవనాల నిర్మాణ డిజైన్ల తయారీ, నిర్మాణ వ్యయం

మిగతా 2 లో

రైతు భరోసా అమలుకు సర్కార్ చర్యలు

మొదటి పేజీ తరువాయి

హయాంలో రూ.10 వేలు అందిస్తే తాము రూ.15 వేలు ఇస్తామని చెప్పింది. కానీ ఏడాది అవుతున్నా ఇప్పటి వరకూ రైతులకు పెట్టుసాయం అందలేదు. వానకాలం సీజన్ కూడా దాదాపుగా ముగియవస్తుంది. రైతు భరోసా డబ్బుల కోసం రైతులు చాలా కాలంగా ఎదురుచూస్తున్నారు. ఈ తరుణంలో హామీని నెరవేర్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఏడాది వేడుకలను ఈ నెల 14 నుంచి డిసెంబర్ 9 వరకూ 26 రోజులు ఉత్సవాలు జరిపేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ వేడుకల్లోనే రైతు భరోసా దశలవారీగా అమలు చేయాలని యోచిస్తోంది. ఒక ఎకరా నుంచి ప్రారంభించి డిసెంబర్ చివరి నాటికి రైతు భరోసా పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణలో ప్రస్తుతం 1.39 కోట్ల ఎకరాల సాగుభూమి ఉంది. మొత్తం రూ.7 వేల కోట్ల నిధులు విడుదల చేయాల్సి ఉంటుంది. దశలవారీగా అంటే ప్రతి 10 రోజులకు రూ.1500 నుంచి 2 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయవచ్చు. మొత్తం 45 రోజుల్లో ఈ ప్రక్రియ ముగించేందుకు ప్రణాళిక రచిస్తోంది. సాగు చేయని భూములకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు మొత్తాలను విడుదల చేసిందని మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆరోపించారు. సాగుకు నోచుకోని భూములకు గత ప్రభుత్వం రూ.25 వేల కోట్లు ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు.

ఎస్సీ గురుకులాల్లో 10వ జోనల్ స్పోర్ట్స్ మీట్

తెలంగాణ బ్యూరో, నవంబర్ 11 (తీన్మార్ న్యూస్): ఎస్సీ గురుకులాల్లో సోమవారం నుంచి 10వ జోనల్ స్పోర్ట్స్ మీట్ జరగనుంది. నాలుగు రోజుల పాటు రాష్ట్రంలోని 241 ఇనిస్టిట్యూషన్స్ లో 11 క్రీడల్లో పోటీలు జరుగనున్నాయి. 20 చోట్ల జరుగనున్న పోటీల్లో 20,485 మంది గురుకుల స్టూడెంట్స్ పాల్గొననున్నారు. ఆయా జోన్లలో వీటిని మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రారంభిస్తారని ఎస్సీ గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణి ఆదివారం ఓ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. అండర్ 14, 17,19 కేటగిరీల్లో పోటీలు జరుగుతాయని ఆమె తెలిపారు. వాలీబాల్, కబడ్డీ, హ్యాండ్ బాల్, బాల్ బ్యాడ్మింటన్, ఖో ఖో, చెస్, క్యారమ్, టెన్నిస్, ఫుట్ బాల్ క్రీడల్లో పోటీలు జరుగుతాయని చెప్పారు. వీటి నిర్వహణకు ఫిజికల్ డైరెక్టర్లను ఒక్కో స్కూల్ ఇన్ చార్జ్ గా, పీఈటీలను ఆర్గనైజర్లుగా నియమించామని వివరించారు. క్రీడల నిర్వహణకు మొత్తంగా 17 కమిటీలను ఏర్పాటు చేశామని సెక్రటరీ వెల్లడించారు. ఈ క్రీడల్లో గెలిచిన సుమారు 4 వేల మందిని స్టేట్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ కు ఎంపిక చేస్తామన్నారు. హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో వచ్చే నెలలో స్టేట్ లెవెల్ క్రీడలు జరుగుతాయని తెలిపారు.

ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణ టెండర్లకు ఆర్అండ్బీ కసరత్తు

మొదటి పేజీ తరువాయి

ఆర్కిటెక్చర్ బాధ్యతలను బెంగళూరుకు చెందిన మనోజ్ అసోసియేట్స్ కు ప్రభుత్వం అప్పగించింది. తొలి దశలో కొడంగల్, మధిర నియోజకవర్గాల్లో ఈ స్కూళ్లను నిర్మించనుండగా నిర్మాణ బాధ్యతలను ఆర్ అండ్ బీకి ప్రభుత్వం అప్పగించింది. ఈ రెండు ప్రాంతాలను ఆర్కిటెక్ట్ కంపెనీ ప్రతినిధులు పరిశీలించినట్లు ఆర్ అండ్ బీ అధికారులు చెబుతున్నారు. ఇక్కడ భూమిని టెస్ట్ చేయడం, గురుకులాల బిల్డింగ్ లు, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, కిచెన్, డైనింగ్ హాల్, పార్కింగ్, గార్డెనింగ్, గ్రౌండ్ వంటి వాటిని ఎక్కడ నిర్మించాలన్న అంశాలపై ప్లాన్ ఖరారు చేసినట్లు తెలుస్తోంది. వీటిని త్వరలో ఆర్ అండ్ బీకి ఆర్కిటెక్ట్ కంపెనీ అందచేయనుంది. అనంతరం బడ్జెట్ పై ఫైనాన్స్ డిపార్ట్ మెంట్‌కు ఒక్కో స్కూల్ కు కంపెనీ అందించిన వివరాలను అధికారులు పరిశీలించి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. అనంతరం ఆర్ అండ్ బీ అధికారులు ఈ నెలలోనే టెండర్లు పిలవనున్నట్లు ఓ ఉన్నతాధికారి తెలిపారు.

గురుకులాల నుంచి నిధులు. అన్ని గురుకులాలను ఒకే క్యాంపస్ లో నిర్మిస్తుండగా ఈ నిధులను ఆయా శాఖల బడ్జెట్ ఫండ్స్ నుంచి ఖర్చు చేయనున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖల నుంచి రూ. 25 కోట్ల నుంచి రూ. 30 కోట్ల చొప్పున అర్ అండ్ బీకి బదిలీ చేయనున్నారని ఉన్నతాధికారి తెలిపారు. ఏడాదిన్నర నుంచి రెండేళ్లలో పూర్తి చేసేలా టెండర్ దక్కించుకున్న కంపెనీకి ప్రభుత్వం గడువు ఇవ్వనుంది. కాగా, రాష్ట్రంలో తొలి దశలో 28 నియోజకవర్గాలకు ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. 20 నుంచి 25 ఎకరాల్లో నిర్మించే ఈ స్కూళ్లకు రూ. 100 కోట్ల నుంచి రూ. 150 కోట్లు ఖర్చు చేయనున్నారు. దసరా రోజు సీఎం రేవంత్ రెడ్డి షాద్ నగర్ నియోజకవర్గంలో, మంత్రులు ఆయా జిల్లాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు శంకుస్థాపనలు చేశారు. వీటిపై ఇటీవల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియాకు వివరాలు తెలియజేశారు. ఈ 28 చోట్ల భూమిని ఇప్పటికే రెవెన్యూ శాఖ నుంచి తీసుకొని బోర్డులు ఏర్పాటు చేశామని కలెక్టర్లు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు.

మెట్రోఎక్స్‌ప్రెస్ పాస్‌తో ఏసీ బస్సుల్లో 10 శాతం రాయితీ

హైదరాబాద్, నవంబర్ 11 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్‌లోని సిటీ బస్సుల్లో మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్‌పాస్‌తో ప్రయాణం చేస్తున్న వారికి టీజీఎస్ఆర్టీసీ శుభవార్త చెప్పింది. మెట్రోఎక్స్‌ప్రెస్ బస్ పాస్‌తో ఏసీ బస్సుల్లో 10 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు ప్రకటించింది. తమ దగ్గర ఉన్న బస్ పాస్‌తో లహరి, రాజధాని, గరుడ ప్లస్, ఈ–గరుడ, తదితర ఏసీ సర్వీసుల్లో ప్రయాణిస్తే టికెట్‌లో 10 శాతం రాయితీని టీజీఎస్ఆర్టీసీ ప్రకటించింది. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలకు వెళ్లే అన్ని టీజీఎస్ఆర్టీసీ ఏసీ బస్సుల్లో ఈ 10 శాతం డిస్కౌంట్ వర్తిస్తుంది. మెట్రో ఎక్స్ ప్రెస్‌తో పాటు మెట్రో డీలక్స్, గ్రీన్ మెట్రో, ఎయిర్ పోర్ట్ పుష్పక్ బస్ పాస్ దారులు కూడా ఈ రాయితీని పొందవచ్చు. 2025, జనవరి 31 వరకు 10 శాతం రాయితీ అమల్లో ఉంటుందని టీజీఎస్ఆర్టీసీ పేర్కొంది. ప్రయాణికులకు ఈ వెసులుబాటు కల్పించడంపై టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ మాట్లాడుతూ "హైదరాబాద్‌లో దాదాపు 70 వేల వరకు మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్ పాసులున్నాయి. వారిలో ఎక్కువగా వీకెండ్‌లో సొంతూళ్లకు వెళ్తున్నారు. ఈ క్రమంలోనే బస్ పాసుదారుల సౌకర్యార్థం ఏసీ సర్వీసుల్లో 10 శాతం రాయితీని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం ప్రకటించింది. సంస్థ అధికారిక వెబ్‌సైట్ %స్త్రంతీఎఎబం.అఅ%లో ముందస్తు రిజర్వేషన్ చేసుకుని రాయితీని పొందవచ్చు. జనరల్ బస్ పాస్ దారులు 10 శాతం డిస్కౌంట్ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాం అని చెప్పారు.

ఇబ్బంది పెట్టే వ్యాపారులపై "ఎస్మా" చర్యలకు ఆదేశాలు

మొదటి పేజీ తరువాయి

విషయంలో రైతులను ఇబ్బందిపెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రైతులను ఇబ్బంది పెట్టే వ్యాపారులపై అవసరమైతే ఎస్సెన్సియల్ సర్వీసెస్ మెయింటెనెన్స్ యాక్ట్ (ఎస్మా) చట్టం కింద చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా అక్కడక్కడ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న సంఘటనలు దృష్టికి రావటంతో స్పందించిన ముఖ్యమంత్రి వెంటనే సంబంధిత అధికారులతో సోమవారం మాట్లాడారు. రైతులు పండించిన పంట ఉత్పత్తుల కొనుగోళ్లలో మోసాలకు పాల్పడటం, రైతులను గందరగోళానికి గురి చేయటం, రైతులను వేధించటం లాంటి సంఘటనలపై కఠినంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రమంతటా ధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరిగేలా అన్ని జిల్లాల కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా ఇబ్బందులుంటే వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరించాలని ముఖ్యమంత్రి సూచించారు.

సుప్రీంకోర్టు 51వ చీఫ్ జస్టిస్‌గా సంజీవ్ ఖన్నా

మొదటి పేజీ తరువాయి

చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, మాజీ సీజేఐ డీవై చంద్రచూడ్, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, మనోహర్ లాల్ ఖట్టర్ తదితరులు హాజరయ్యారు. కాగా, భారత 51వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా ఆరు నెలలు మాత్రమే ఉంటారు. ఆయన 2025 మే 13న పదవీ విరమణ చేస్తారు. న్యూఢిల్లీలో 1960, మే 14న జన్మించిన సంజీవ్ ఖన్నా ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన క్యాంపస్ లా సెంటర్‌లో న్యాయశాస్త్రాన్ని చదివారు. ఢిల్లీ హైకోర్టులో 2005లో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2006లో శాశ్వత జడ్జి అయ్యారు. 2019, జనవరి 18న సుప్రీంకోర్టు జడ్జిగా పదోన్నతి పొందారు. సుప్రీంకోర్టు జడ్జిగా ఆయన పలు ప్రముఖ తీర్పుల్లో భాగస్వామిగా ఉన్నారు. ఎన్నికల బాండ్లను రద్దు చేయడం, ఈవీఎంలు విశ్వసనీయమైనవని ప్రకటించడం, 370 అధికరణ రద్దును సమర్థించడం, ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడం లాంటి కీలక తీర్పులు ఇచ్చిన ధర్మాసనాల్లో జస్టిస్ ఖన్నా భాగస్వామిగా ఉన్నారు. కాగా రెండేండ్ల పాటు సీజేఐగా పనిచేసిన జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవీ కాలం ఆదివారంతో ముగిసింది. అయోధ్య జన్మభూమి వివాదం, ఆర్టికల్ 370 రద్దు, స్వలింగ సంపర్కాన్ని నేరరహితం చేయడం వంటి తీర్పులలో భాగస్వామి కావడమే కాక, సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా 38 రాజ్యాంగ ధర్మాసనాలలో ప్రాతినిధ్యం వహించారు. సుప్రీంకోర్టులో 500కు పైగా తీర్పులు ఇచ్చారు. ఒక్క తీర్పులలోనే కాక, న్యాయ విభాగంలో పలు సంస్కరణలు ప్రవేశపెట్టి తనదైన ముద్ర వేశారు. ఇప్పటివరకు కళ్లకు గంతలతో ఉన్న న్యాయదేవత స్థానంలో ఒక చేతిలో త్రాసు, మరో చేతిలో రాజ్యాంగం చేతబట్టిన కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేయించారు.

రోడ్లపై గుంతలను పూడ్చేందుకు అధునాతన మేషణరీలు

రంగారెడ్డి జిల్లా, నవంబర్ 11 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో రోడ్లపై గుంతలను పూడ్చేందుకు అధునాతన పద్ధతులు, మెషినరీని ఉపయోగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు. సోమవారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం చిలుకూర్ గ్రామం వద్ద రహదారులపై గుంతలను పూడ్చేందుకు సిద్ధం చేసిన ఎయిర్ ప్రెషర్ జెట్ ప్యాచర్, పాట్ హోల్ అండ్ రోడ్ మెయింటెనెన్స్ మిషనరీ పనితీరును ఆర్ అండ్ బీ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ వికాస్ రాజ్, స్పెషల్ సెక్రెటరీ దాసరి హరిచందనతో కలిసి మంత్రి మిషన్ల పనితీరును పరిశీలించారు స్వయంగా ఎయిర్ ప్రెషర్ జెట్ ప్యాచర్ మిషన్ ఎక్కిన మంత్రి మెషినరీ పనితీరు గురించి టెక్నిషియన్లతో చర్చించారు. 6ఎంఎం, 25ఎంఎం స్టోన్ మెటీరియల్, డస్ట్ తో కూడిన మిశ్రమం ఏ విధంగా రోడ్లపై గుంతలను పూడుస్తుందో పరిశీలించారు. రోజుకు 10–20 కిలోమీటర్ల మేర గుంతలను పూడ్చే సామర్థ్యం కలిగిన రెండు మిషన్లను ఆయన స్వయంగా పరిశీలించి మిషనరీ సామర్థ్యం గురించి, వాటి పనితీరుగురించి టెక్నిషియన్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం, మీడియాకు వివరాలను వెల్లడించారు. రోడ్లపై గుంతలను సంప్రదాయ పద్ధతుల్లో నింపడం వల్ల నెలల సమయం పడుతుందని ఈ లోపు రహదారులపై మరోచోట గుంతలు పడుతున్నాయని మెకనైజ్డ్ రోడ్ రిపేరింగ్ విధానంలో గుంతలను పూడిస్తే తక్కువ సమయంలో ప్రజలకు మెరుగైన రవాణా వ్యవస్థను అందించవొచ్చని తెలిపారు. అంతేకాదు, 90% కార్బన్ ఎమిషన్స్ ను తగ్గించగలిగే ఎకోఫ్రెండ్లీ పద్ధతుల వల్ల పర్యావరణానికి హాని తక్కువగా ఉండటంతో పాటు రద్దీగా ఉండే రహదారులపై పనులు వేగంగా చేయడం వల్ల ప్రమాదాలు తగ్గుతాయని ఖచ్చితత్వంతో ప్యాచ్ వేయగలిగే మెకనైజ్డ్ సిస్టం వల్ల ప్యాచ్ వేసినట్టు కనిపించకుండా సహజంగా రోడ్డు వేసినట్టే ఉంటుందని దాని వల్ల వాహనాలు కుదుపులకు గురికాకుండా పూర్తిగా రోడ్డంత ఒకేసారి వేసినట్టు ఉంటుందని తెలిపారు. వీటితో పాటు

తక్కువ ఖర్చుతో ఎక్కువ రోడ్లను తక్కువ సమయంలో రిపేర్లు చేయడం వల్ల ప్రభుత్వానికి ఆర్థిక భారం తగ్గడంతోపాటు ప్రజలకు గుంతలు లేని రోడ్లు అందుబాటులోకి వొస్తాయని ఆయన చెప్పారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఇబ్బందులు గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యం ఇప్పటికి ప్రభుత్వానికి గుదిబండగా మారిందని రాష్ట్రంలో ఏ ఊరికి పోయినా రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయని 7 లక్షల కోట్ల అప్పులు చేసి దోచుకొని తెలంగాణ ప్రజలపై భారం మోపిన కేసిఆర్ కనీసం రోడ్లపై గుంతలు కూడా పూడ్చలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల మెరుగైన జీవన ప్రమాణాలు అందించడంలో రోడ్లు కీలకపాత్ర పోషిస్తాయని చెప్పిన మంత్రి అందుకు అనుగుణంగా వ్యూహాత్మక ప్రణాళికలను అమలు చేస్తున్నామని రాబోయే రోజుల్లో ఎక్కడా గుంతలనేవి లేకుండా చేస్తామని తేల్చిచెప్పారు.

విడుదలైన ఓయూ పరిధి బీఎడ్ రివాల్యుయేషన్ ఫలితాలు

హైదరాబాద్, నవంబర్ 11 (తీన్మార్ న్యూస్): ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఎడ్ రివాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఎడ్ మొదటి సెమిస్టర్ పరీక్షల రివాల్యుయేషన్ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ %ఒఒఒ.శీంఝఅఱ.ఖఎ.అఅ%లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీం కోర్టు

మొదటి పేజీ తరువాయి

అయిందని న్యాయమూర్తులు సూర్య కాంత్, ఉజ్జల్ భూయాన్‌తో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. దానిని విధానపరమైన అంశంగా సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంటూ, అటువంటి వ్యవహారాల్లో న్యాయస్థానాలు జోక్యం చేసుకోరాదని, బీహార్ ఉప ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు జరిగాయని చెప్పింది. ఇతర రాజకీయ పార్టీలకు సమస్య లేదు. మీకు మాత్రమే సమస్య ఉంది. మీరు కొత్త రాజకీయ పార్టీ, ఇటువంటి వ్యవహారాల గురించి మీరు తెలుసుకోవడం అవసరం అని బెంచ్ వ్యాఖ్యానించింది. బీహార్‌లో ఛట్ పూజ వంటి ముఖ్యమైన ఇతర పండుగ ఏదీ లేదని పిటిషనర్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి చెప్పారు. ఉత్తర ప్రదేశ్, పంజాబ్, కేరళలలో ఎన్నికల తేదీలను మతపరమైన కార్యక్రమాల ప్రాతిపదికపై ఎన్నికల కమిషన్ ముందుకు జరిపిందని, కానీ, ఛట్ పూజ పండుగ ఉన్నప్పటికీ బీహార్ ఎన్నికల విషయంలో ఆ విధంగా వ్యవహరించలేదని పిటిషనర్ వాదించారు. బీహార్‌లోని రామ్‌గఢ్, తరారి, బేలాగంజ్, ఇమామ్‌గంజ్ అసెంబ్లీ సీట్లకు ఉప ఎన్నికలు బుధవారం (13న) నిర్వహించనున్నారు.

రాష్ట్రంలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

హైదరాబాద్, నవంబర్ 11 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో మళ్లీ ఐఏఎస్‌ల బదిలీలు జరిగాయి. ఈ సారి 13 మంది ఐఏఎస్ ఆఫీసర్లు బదిలీ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. పర్యాటకం, సాంస్కృతిక, యువజన సర్వీసుల శాఖ కార్యదర్శిగా స్మితా సబర్వాల్ నియామకం అయ్యారు. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ కార్యదర్శిగా స్మితా సబర్వాల్ అదనపు బాధ్యతల్లో కొనసాగనున్నారు. బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా ఇ. శ్రీధర్, దేవాదాయ శాఖ కమిషనర్‌గా శ్రీధర్‌కే అదనపు బాధ్యతలు అప్పగించారు. మహిళ, శిశు సంక్షేమం, ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శిగా అనితా రామచంద్రన్, జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఇలంబరితి, రవాణా శాఖ కమిషనర్‌గా కే సురేంద్ర మోహన్, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్‌గా సీహెచ్ హరికిరణ్, ట్రాన్స్ కో సీఎండీగా కృష్ణ భాస్కర్, డిప్యూటీ సీఎం ప్రత్యేక కార్యదర్శిగా అదనపు బాధ్యతల్లో కూడా కృష్ణ భాస్కర్ కొనసాగనున్నారు. ఆరోగ్యశ్రీ ట్రస్టు సీఈవోగా శివశంకర్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి డైరెక్టర్‌గా సృజన నియామకం అయ్యారు.

సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్రానికి కేటీఆర్ ఫిర్యాదు

మొదటి పేజీ తరువాయి

ఫిర్యాదు చేసింది. ఢిల్లీలో తాను ల్యాండ్ అయితే హైదరాబాద్ లో భూకంపం వచ్చిందంటూ కొన్ని గంటల కింద కేటీఆర్ చేసిన పోస్టుతో తెలంగాణలో రాజకీయాలు మరింత వేడెక్కాయి. ఐతే అమృత్ స్కీమ్ లో భాగంగా కేంద్రం ఇచ్చే నిధులతో చేయించే పనుల టెండర్లలో అవకతవకలు జరిగాయని కేటీఆర్ కొన్ని రోజుల కిందట ఆరోపించారు. లేఖ ద్వారా కేంద్రానికి లేఖ పంపి సీఎం రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నేతల్ని సైతం డిమాండ్ చేశారు. మరో అడుగు ముందుకేసి ఢిల్లీకి వెళ్లిన కేటీఆర్ అమృత్ టెండర్లు సహా ఇతర విషయాలలో ప్రభుత్వ అవినీతి, సీఎం రేవంత్ అధికార దుర్వినియోగంపై కేంద్ర మంత్రులకు, దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేస్తున్నారు. బీజేపీ తెలంగాణ నేతలు రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫిర్యాదుకు, ఢిల్లీ పర్యటనపై ఎలా స్పందిస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

దేశ యువత సామర్థ్యానికి ఆశ్చర్యపోతోన్న ప్రపంచం

మొదటి పేజీ తరువాయి

వడ్తాల్‌లోని శ్రీ స్వామినారాయణ్ మందిర్ 200వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఈ ఉదయం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగించిన మోదీ, మన యువతకు ప్రపంచ డిమాండ్ మరింత పెరుగుతుందని అన్నారు.

అభివృద్ధి చెందిన భారతదేశం కోసం యువత సాధికారత సాధించాలని, నైపుణ్యం కలిగిన యువత దేశానికి అతిపెద్ద శక్తిగా మారతారని ఆయన అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం 200 రూపాయల వెండి నాణెం మరియు స్మారక స్టాంపును విడుదల చేయడం పట్ల ప్రధాన మంత్రి తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. 200 ఏళ్ల కిందట స్వామినారాయణ స్థాపించిన వడ్తాల్ ధామ్ ఆధ్యాత్మిక చైతన్యాన్ని ప్రజలు సజీవంగా ఉంచుకున్నారని అన్నారు. ప్రజలకు భారతీయ సంస్కృతి నిత్య ప్రవాహానికి ఈ సందర్భం నిదర్శనమని అన్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

నిరుద్యోగం.. పడిపోతున్న రూపాయి

ధరల పెరుగుదల.. ప్రమాదకరంగా ఆర్థిక పరిస్థితి.. అసలు ఇవేవీ సమస్యలు కావు. యువకులకు సరైన సమయంలో పెళ్లి కాకపోవడమే ఇప్పుడు అసలైన సమస్య. పెళ్లి కాని ప్రసాద్ లు పెరిగిపోతున్నారు.. ఇది ఇండియాలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఉంది. ఇందుకు తగ్గట్టుగానే ప్రతి దేశంలో జనాభా తగ్గుదల కనిపిస్తుంది. ముఖ్యంగా జపాన్ లో అయితే పెళ్లి, పిల్లలు, సంసారం అనే వాటికి దూరం అయ్యారు విలాసవంతమైన జీవితాన్ని కోరుకుంటున్నారు. పెద్ద ఫ్లాటూ కారూ అంటూ ఆదాయానికి మించి ఖర్చు చేసి చివరికి పరిస్థితి చేయి దాటిపోయాక ఒత్తిడికి లోనవుతుంటారు. ఆ ప్రభావమంతా భాగస్వామి మీద పడుతుంది. గొడవలు మొదలవుతాయి. చివరికి– నీవల్లే అంటే కాదు నీవల్లే అని ఆరోపించుకుంటూ సమస్యను తెగేదాకా లాగుతున్నారు. ఇద్దరూ ఉద్యోగం చేస్తుంటే ఇంటికి రాగానే అతడు టీవీ దగ్గర కూర్చుంటాడు. వచ్చీ రావడంతోనే మళ్లీ వంటింట్లోకి వెళ్లి పనిచేయడానికి ఆమె చికాకుపడుతుంది. మాటామాటా పెరుగుతుంది. మనసు విరిగిపోతుంది. బంధం పట్ల అసంతృప్తి పేరుకుపోతుంది. చాలాసార్లు తల్లిదండ్రుల జోక్యమూ పెద్ద సమస్యగా మారుతోంది. ఇద్దరికీ ఉద్యోగం ముఖ్యం. కెరీర్‌లో పైకెదగాలని ఆశపడుతూ ఆ క్రమంలో అనుబంధానికి ప్రాధాన్యమివ్వడం లేదు. చిన్న చిన్న అభిప్రాయభేదాలొచ్చినప్పుడు కూర్చుని మనసు విప్పి మాట్లాడుకునే పరిస్థితి ఉండటం లేదు. ఇప్పటి యువతరం అలవాట్లూ కొంతవరకు కుటుంబజీవనాన్ని ఇబ్బంది పెడుతు న్నాయి. ఆలస్యంగా పడుకోవడం, ఆలస్యంగా లేవడం, పబ్బులూ క్లబ్బులూ, సిగరెట్టూ మద్యంలాంటివీ... గొడవలకు దారితీసి చినికి చినికి గాలివానని చేస్తున్నాయి. సంబంధాలు చూసుకునేటప్పుడు చదువూ హోదా అందచందాలు లాంటివి చూస్తున్నారు కానీ కంపాటిబిలిటీ గురించి ఆలోచించడం లేదు. యువత కూడా భాగస్వామిని ఎంచుకునేటప్పుడు ఆశయాలకు ప్రాధాన్యమివ్వాలో అభిరుచులకు ప్రాధాన్యమివ్వాలో తెలుసుకోలేకపోతున్నారు. లైంగిక సమస్యలూ ఈమధ్య విడాకులకు కారణమవుతున్నాయి. సమస్యని దాచి పెళ్లి చేసుకోవడంవల్ల తర్వాత అది విడాకులకు దారితీస్తోంది. ముఖ్యంగా జపాన్ దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లోని అబ్బాయిలను పెళ్లి చేసుకునేందుకు కొత్త స్కీం తీసుకొచ్చింది అక్కడి ప్రభుత్వం. ఈ స్కీం పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. జపాన్ దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లోని అబ్బాయిలను.. అమ్మాయిలు పెళ్లి చేసుకుంటే మన భారత కరెన్సీలో మూడున్నర లక్షల రూపాయలు ఇవ్వనున్నారు. జపాన్ దేశం కరెన్సీలో 6 లక్షల యెన్ లు.. ఈ డబ్బులు అమ్మాయిల బ్యాంక్ అకౌంట్ లో వేస్తారు. ఈ స్కీం తీసుకు రావటానికి కారణం లేకపోలేదు. జపాన్ లో గ్రామీణ ప్రాంతాల్లో జనాభా సంఖ్య భారీ స్థాయిలో తగ్గిపోతుంది. అందరూ పట్టణాలు, నగరాలకు వలస వెళుతున్నారు. దీన్ని అరికట్టి.. గ్రామీణ ప్రాంతాల్లో జనాభా సంఖ్య పెంచటమే ఈ పథకం ఉద్దేశం. జపాన్ దేశంలోని ఏ ప్రాంతం అమ్మాయి అయినా సరే.. గ్రామీణ ప్రాంతంలోని అబ్బాయిని మ్యారేజ్ చేసుకుని.. అక్కడే నివాసం ఉండాలి. అక్కడే పిల్లలను కనాలి అన్నమాట. దేశం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య" ఇవీ మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో శరద్ పవర్ పార్టీకి చెందిన అభ్యర్థి రాజే సాహెబ్ దేశ్ ముఖ్ చేసిన వ్యాఖ్యలు. సహజంగా ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ప్రజలకు వరాలు ఇస్తుంటాయి. అరచేతిలో స్వర్గాన్ని చూపిస్తుంటాయి. సంక్షేమ మంత్రాన్ని పటిస్తుంటాయి. ఉచితాల తాయిలాలను వేస్తుంటాయి. కానీ, ఇదంతా రొటీన్ అయిపోయింది. ఇలాంటి సమయంలో మన దేశం ఎదుర్కొంటున్న అసలైన సమస్యను శరద్ పవర్ పార్టీకి చెందిన అభ్యర్థి రాజే సాహెబ్ దేశ్ ముఖ్ తెరపైకి తెచ్చారు. ఎన్నికల ప్రచారంలో ప్రత్యర్థి పార్టీల మీద విమర్శలు చేయకుండా.. అసలైన సమస్యను ప్రస్తావించారు. "వయసు వచ్చిన యువకులకు పెళ్లి చేస్తానని.. జీవన ఉపాధిని కూడా కల్పిస్తానని" ఆయన ఎన్నికల ప్రచారంలో చెప్పడం దేశవ్యాప్తంగా చర్చకు కారణమవుతోంది. నిజానికి దేశంలో నిరుద్యోగం ఎక్కువగా ఉంది. ఆర్థిక అంతరం పెరిగిపోయింది. ఇంకా చెప్పాలంటే అనేక సమస్యలు ఉన్నాయి. కానీ వాటన్నింటికీ మించి ఈడు వచ్చిన యువకులకు పెళ్లిళు కాకపోవడం అనేది అతిపెద్ద సమస్యగా మారింది. కేవలం దక్షిణాది రాష్ట్రాలలోనే ఈ సమస్య లేదు. ఉత్తరాది, ఈశాన్య రాష్ట్రాల్లో కూడా ఈ సమస్య ఉంది. కేవలం ఆదివాసి, ఆదిమ జాతులలోనే ఈ సమస్య లేదు.. ఇటీవల ఓ సంస్థ నిర్వహించిన సర్వే ప్రకారం గత 10 ఏళ్లలో పెళ్లికాని యువకుల సంఖ్య దేశంలో పెరుగుతున్నట్టు తెలుస్తోంది. ఒకప్పటిలాగా అమ్మాయిలు పెద్దల మాట విని.. వారు సూచించిన అబ్బాయిని చేసుకునే పరిస్థితి లేదని తెలుస్తోంది. "ఉద్యోగం, కెరియర్, ఆర్థిక స్థిరత్వం, దురలవాట్లు లేనివారిని అమ్మాయిలు కోరుకుంటున్నారు. అన్ని విషయాలలోనూ ఒక స్పష్టతతో వ్యవహరిస్తున్నారు. ఒకవేళ కట్టుకున్నవాడు పెత్తనం చేసినట్టు కనిపిస్తే.. మొహమాటం లేకుండా దాంపత్యానికి వీడ్కోలు పలుకుతున్నారు. అందువల్లే చాలామందికి పెళ్లిళ్లు కావడం లేదు. ఫలితంగా చాలామంది యువకులు ఒంటికాయ శొంఠి కొమ్ము జీవితానికి అలవాటు పడుతున్నారని" ఆ సంస్థ తన సర్వేలో ప్రకటించింది. భ్రూణ హత్యలు పెరిగిపోవడం.. ఆడపిల్లలను ఎక్కువగా కనకపోవడం.. చాలా రాష్ట్రాలలో లింగ సమానత్వం లేకపోవడం కూడా ఈ సమస్యకు ప్రధాన కారణమని తెలుస్తోంది. ఈ పథకంపై ప్రతిపక్షాలకు విమర్శలకు దిగాయి. మహిళల స్వేచ్ఛకు. సమానత్వానికి ఇది భంగం అంటూ నిరసనలకు దిగారు. ఇక అమ్మాయిలు అయితే రచ్చ రచ్చ చేశారు. మేం అంత తక్కువగా కనిపిస్తున్నామా.. మాకు స్వేచ్ఛ లేదా.. మాకు సొంత ఆలోచన లేదా.. మమ్మల్ని బానిసలుగా చూస్తున్నారా ఆందోళనలకు దిగారు. ప్రభుత్వం ఏదో అనుకుంటో.. అది మరోలా మారిపోయింది. మేం ఎవర్ని పెళ్లి చేసుకోవాలో కూడా ప్రభుత్వమే డిసైడ్ చేస్తుందా అంటూ జపాన్ అమ్మాయి గరం గరం అయ్యారు. దీంతో ప్రభుత్వం ఈ పథకాన్ని రద్దు చేసింది. ఇదేదో జపాన్ దేశానికే పరిమితం అయిన సమస్యగా చూడాల్సిన అవసరం లేదు.. ఇది భారతదేశం లోనూ ఉన్నదే. రైతు అంటే పిల్లను ఇచ్చే వారు రోజురోజుకు తగ్గిపోతున్నారు. చిన్న ఉద్యోగం అయినా అది టౌన్ లో ఉండాలి.. అబ్బాయి అక్కడే ఉండాలి అనే ఆలోచన బలంగా ఉంది అమ్మాయిల్లో.. ఇది ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లోని రైతు బిడ్డలు ఎదుర్కొంటున్న సమస్య. మొత్తంగా చూస్తే శరద్ పవర్ పార్టీకి చెందిన అభ్యర్థి రాజే సాహెబ్ దేశ్ ముఖ్ లేవనెత్తించిన విషయం మామూలుది కాదు. అదేదో ఎన్నికల ప్రచారానికి సంబంధించిన స్టంట్ కూడా కాదు. ఈడొచ్చిన యువకులకు పెళ్లిళ్లు సరిగా కాకపోతే అది అంతిమంగా జనాభా పెరుగుదలపై పడుతుంది.

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- **ఆన్లైన్ మోసాలకు, లోన్ యాప్ లకు దూరంగా ఉండాలి**
- **పోలీస్ కళా బృందంతో డ్రగ్స్, సైబర్ నేరాల పై అవగాహన**
- **ప్రజలు సైబర్ మోసాలపై పిర్యాదుకు 1930 టోల్ ఫ్రీ నంబర్**
- **హుజుర్నగర్ సీఐ చరమందరాజు**

సూర్యాపేట, నవంబర్ 11, (తీన్మార్ న్యూస్): సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ సిఐ చరమందరాజు అన్నారు. జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు పాలకీడు మండల ఎస్ఐ లక్ష్మీ నరసయ్య తో జాన్ పహాడ్ గ్రామంలో సైబర్ నేరాలపైన పోలీసు కళాభృందం తో ప్రజల కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ చరమందరాజు మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దని బ్యాంక్ ఖాతా,ఎటిఎం కార్డ్ వివరాలు, ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దని అన్నారు. ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దని మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్ద అని కోరారు. ప్రజలు సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. పాలకీడు ఎస్ ఐ లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డీపీ లుగా పెట్టుకోవద్దని చెప్పారు. మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అని డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దని ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని హెచ్చరించారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. పుట్టిన తేదీలను,ఫోన్ నెంబర్లను పాస్వర్డ్ గా పెట్టుకోవద్దు అని సూచించారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డు పెట్టుకోవాలని సూచించారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఉపేంద్ర చారి, కానిస్టేబుల్ నరేష్, హొంగార్డ్ లక్ష్మయ్య, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపి, క్రిష్ణ,చారి, మరియు ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులు చెడు అలవాట్లకు బానిస కావొద్దు

సైబర్ క్రైమ్ లపై అవగాహన

సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్,సబ్ ఇన్స్పెక్టర్ సురేష్

అమరచింత, నవంబర్ 11 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా అమరచింత మండలం మస్తీపురం గ్రామంలోని స్థానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో అమరచింత పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు సైబర్ క్రైమ్ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను చెడు మంచి అలవాట్లను ఏ విధంగా ప్రభావితం చేస్తాయో వివరించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు బానిస కాకుండా దూరంగా ఉండాలని తెలిపారు. చెడు అలవాట్లకు అలవాటు అయితే జరిగే పరిణామాలను వివరించారు. అదేవిధంగా సైబర్ క్రైమ్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని పలు సూచన సలహాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో హెచ్ఎం వెంకటన్న, ఎంఈఓ భాస్కర్ సింగ్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వామపక్షాలే నిజమైన ప్రజల పక్షాలు

- **కేంద్ర రాష్ట్ర విధానాలతో ప్రజల ఇబ్బందులు**
- **కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలి**
- **సిపిఐఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి**

సూర్యాపేట, నవంబర్ 11 (తీన్మార్ న్యూస్): పాలకుల తప్పుడు విధానాలపై ప్రజా పోరాటాలు బాంబుల్లా పేలాలని, సిపిఐఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం సూర్యాపేట జిల్లా పాలకీడు మండలంలోని గుడుగుంట్ల పాలెం గ్రామం లో జరిగిన సిపిఎం పార్టీ మూడవ మండల మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గత పదిన్నర సంవత్సరాలుగా ధరలు మీద ధరలు పెంచి ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం కావస్తున్న ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయలేదని మండిపడ్డారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై రైతులు, కార్మికులు అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని, నిరుద్యోగులు ధర్నాలు చేస్తున్నారని తెలిపారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న మోడీ మాటలు నీటి మీద రాతలుయ్యాయి అన్నారు. కార్మిక చట్టాలను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని తెలిపారు. ఆ పార్టీ మండల మహాసభ మాజీ జెడ్పిటిసి ముషం నరసింహ, ఆ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి తరికొండ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆ గ్రామంలో భారీ ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. అమరవీరులు నారాయణరెడ్డి, దిద్దకుంట్ల నర్సిరెడ్డి, ఉండు చెవిరెడ్డి, రాపోలు వెంకటేశం స్మారక స్తూపాలకు పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం జరిగిన మహాసభలో మండల కమిటీని నూతనంగా ఎన్నుకున్నారు. రంగారెడ్డి సమక్షంలో స్థానికులు దిద్దకుంట్ల రామిరెడ్డి, గుండ్ర సాంబి రెడ్డి తో పాటు మరికొంతమంది సిపిఎం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు, మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు నగేష్, మాజీ ఎంపీటీసీ దొంగల వెంకటయ్య, పల్లె వెంకట్ రెడ్డి, వట్టెకు సైదులు, పాండు నాయక్, మఠంపల్లి మండల కార్యదర్శి బాలునాయక్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మట్టేష్, మండల కమిటీ సభ్యులు గుర్రం ధనమూర్తి, పురుషోత్తం రెడ్డి, మల్లారెడ్డి, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

డిటీవో శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిసిన అచ్చునూరి కిషన్

ములుగు, నవంబర్ 11 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా కేంద్రంలోని రవాణా శాఖ కార్యాలయంలో నూతనంగా వచ్చిన జిల్లా రవాణా శాఖ అధికారి బి. శ్రీనివాస్ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యులు అచ్చునూరి కిషన్, ములుగు పట్టణ ప్రధాన కార్యదర్శి కోగిల రాంబాబు, ముత్తేబోయిన ప్రసాద్, రమేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నిరుపేదల అభ్యున్నతికి అధికారులు కృషి చేయాలి

- **కేంద్ర సంక్షేమ పథకాలు చిట్టచివరి వ్యక్తికి కూడా అందించాలి**
- **కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి, బండి సంజయ్**

ములుగు జిల్లా, నవంబర్ 11 (తీన్మార్ న్యూస్): మారుమూల వెనకబడిన ప్రాంతాల నిరుపేదల అభ్యున్నతికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని, 2028 సంవత్సరం నాటికి ఆర్థిక ప్రగతిలో భారత్ మూడో స్థానంలో ఉండే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని కేంద్ర హెూం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి, బండి సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం ములుగు జిల్లా పర్యటన లో భాగంగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో కేంద్ర హెూం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి, బండి సంజయ్ కుమార్ గారికి, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, ఎస్పి శబరిష్, ఐటిడిఏ పి. ఓ. చిత్ర మిశ్రా, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీఓ ఎన్. వెంకటేష్ లు పూల మొక్కలు అందజేసి సాదర స్వాగతం పలికారు. అనంతరం కేంద్ర హెూం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి, బండి సంజయ్ కుమార్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అక్కడ నుండి బయలుదేరి కలెక్టరేట్ సమావేశ మందిరం లో కేంద్ర హెూం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంపూర్ణత అభియాన్ కార్యక్రమం పై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధి పై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ఇచ్చారు. జిల్లాలో కేంద్ర ప్రభుత్వం ద్వారా జరుగుతున్న అభివృద్ధిని వివరించి సమ్మక్క సారక్క ట్రైబల్ యూనివర్సిటీ, రామప్ప గురించి వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర హెూం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జిల్లాలో ఉన్న వెనుకˇబడిన మండలం కన్నాయిగూడెంలో నీతి సూచికలను జూలై నుంచి సెప్టెంబర్ వరకు జరిగిన సంపూర్ణత అభియన్ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. నీతి అయోగ్ జిల్లాలో సూచించిన ఆరు ఇండికేటర్లను మరియు మండలంలో సూచించిన ఇండికేటర్ లను పురోగతి వాటి అమలులో ఎదురవుతున్న సమస్యల గురించి అధికారు లకు అడిగి తెలుసుకున్నారు. మంత్రి మాట్లాడుతూ దేశ సమగ్ర అభివృద్ధి కోసం సంక్షేమ ఫలాలు అందరికీ అందించాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. 2018 సంవత్స రంలో భారతదేశం ఆర్థిక ప్రగతిలో 11వ స్థానంలో ఉండేదని ప్రస్తుతం ఐదవ స్థానానికి చేరిందని, 2028 సంవత్సరానికి మూడవ స్థానానికి తీసుకురావాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. దానిలో భాగంగానే దేశవ్యాప్తంగా నీతి ఆయోగ్ ద్వారా సంపూర్ణత అభియాన్ కార్యక్రమానికి చేపట్టడం జరిగిందని తెలిపారు. దేశంలోని వెనుకబడ్డ ప్రాంతాలలో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం తీసుకురావడం జరిగిందని తెలిపారు. సంపూర్ణత అభియాన్ లో భాగంగా ముఖ్యంగా వెనుకబడ్డ ప్రాంతాలలో కనీస అవసరాలు విద్య, వైద్యం, ఆరోగ్యం , పారిశుధ్యం అంశాలలో అభివృద్ధికి మొదటగా 2018 సంవత్సరంలో దేశవ్యాప్తంగా 112 జిల్లాలను ప్రామాణికంగా తీసుకొని అమలు చేయడం జరిగినదని తెలిపారు. తదుపరి 2023 సంవత్సరం లో దేశవ్యాప్తంగా 500 ప్రత్యేక బ్లాక్ లను గుర్తించి ఆ ప్రాంతాలలో సంపూర్ణత అభియాన్ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రం లో 10 బ్లాక్ లను ఎంచుకోవడం జరిగిందని, అందులో భాగంగానే ములుగు జిల్లాలోని కన్నాయిగూడెం మండలాన్ని ఎంచుకోవడం జరిగిందని ఆరు ప్రామాణిక అంశాలుగా తీసుకొని లక్ష్యాన్ని ఏ మేరకు చేరుకోవడంలో ఎలాంటి అవాంతరాలు తలెత్తుతున్నాయి తదితర అంశాలను తెలుసుకోవడం కోసమే ఈరోజు ములుగు జిల్లాకు రావడం జరిగిందని పేర్కొన్నారు. సంపూర్ణత అభియాన్ కార్యక్రమంపై పూర్తిస్థాయిలో అందరికీ అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకునే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. మళ్లీ త్వరలోనే సంపూర్ణత అభియాన్ కార్యక్రమంపై సమీక్ష సమావేశం పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు ప్రాంతం మొదటి స్థానంలో నిలిచేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. అనంతరం వెంకటాపూర్ మండలంలోనీ లింగాపూర్ గ్రామం నంది పహాడ్ గుత్తి కాయ గూడెంలో సి ఎస్ ఆర్ నిధులతో అభివృద్ధి చేయబడిన స్వచ్ఛమైన తాగునీటి కోసం బోర్‌వెల్, వాటర్ ట్యాంక్, కమ్యూనిటీ టాయిలెట్లు, కమ్యూనిటీ షెడ్, కేంద్ర హెూం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, కేంద్ర హెూం వ్యవహారాల శాఖ పి.ఎస్. ఆంద్ర వంశి ఐఏఎస్ , జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,ఐటిడిఏ పి. ఓ. చిత్ర మిశ్రా లతొ కలసి పరిశీలించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంను సందర్శించి చిన్న పిల్లలకు అన్న ప్రసన, గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం,విద్యార్థులకు అక్షరాభ్యాసం చేశారు. కేంద్ర మంత్రి ప్రజలతో సూచిక అమలు వివరాలను తెలుసుకున్నారు. 12 సూచికలైన విద్య, వైద్యం, వ్యవసాయం పౌష్టికాహారం, సామాజిక అభివృద్ధి రంగలో లో భాగంగా ప్రతి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పుస్తకాల పంపిణీ, ప్రతి సెకండరీ పాఠశాలలో విద్యుత్ కనెక్షన్, వైద్యంలో గర్భిణీ నమోదు మొదటి మూడు నెలలలో బిపి మరియు డయాబెటిస్ స్క్రీనింగ్, చిన్నపిల్లల టీకాల విషయం గురించి ఆరా తీశారు. వ్యవసాయ రంగం లో రైతులకు సాయిల్ హెల్త్ కార్డ్స్ పంపిణీ, సామాజిక అభివృద్ధిలో ప్రతి మహిళా సంఘానికి లోన్ల పంపిణీ, జిల్లా మరియు మండలము పౌష్టికాహారంలో ఐసీడీఎస్ నమోదైన ప్రతి గర్భిణీ పౌష్టికాహారం అందించాలని సంపూర్ణత అభియాన్ ముఖ్య ఉద్దేశం, ప్రతి చిట్టచివర ఉన్న అభివృద్ధికి దూరంగా ఉన్నా ప్రదేశాలలో నివసిస్తున్న ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని నీతి అయోగ్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రోగ్రాం గురించి ఆరా తీశారు. సంపూర్ణత ముఖ్య ఉద్దేశం 100 శాతం నీతి ఆయోగ్ సూచించిన ఇండికేటర్లను ప్రతి చివరి వ్యక్తికి అందేలా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. లింగాపూర్ గ్రామంలో రైతులతో మరియు మహిళా స్వయం సంఘాలతో గర్భిణి స్త్రీలతో వారికి కేంద్రం నుంచి మరియు రాష్ట్రం నుంచి అందుతున్న పథకాల గురించి చర్చించారు. జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ జిల్లా లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఫలితంగా మాతృ మరణాల రేట్, శిశు మరణాల రేటు తగ్గాయని పేర్కొన్నారు. సమ్మక్క, సారలమ్మ యూనివర్సిటీ తరగతులు ప్రారంభం అయ్యాయని తెలిపారు. ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ముందుకు పోతున్నామని తెలిపారు. రాష్ట్రంలో జిల్లాను అన్ని రంగాల్లో ముందు ఉంచేందుకు అధికారులు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మంత్రి, పి.ఎస్.లను శాలు వాతో కలక్టర్ సత్కరించారు. ఆదివాసీ చిత్రాలకు సంబంధించిన జ్ఞాపకాలను బహుకరించారు. ఈ కార్యక్రమములో జిల్లా అధికారులు, తహసీ ల్దార్లు,ఎం పి డి ఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం: ఏఐవైఎఫ్

అఖిల భారత యువజన సమాఖ్య
AIYF
వనపర్తి జిల్లా సమితి

ఆత్మకూర్, నవంబర్ 11 (తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించకపోతే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వనపర్తి జిల్లా ఏఐవైఎఫ్ కార్యదర్శి ఎండి కుతుబ్ హెచ్చరించారు. సోమవారం ఆయన ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలోని సమస్యలపై ఏఐవైఎఫ్ నాయకులతో కలిసి పలు వార్డుల్లో తిరిగి సమస్యలపై కాలనీవాసులతో చర్చించారు. మునిసిపాలిటీలో సిసి రోడ్లు లేక కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నారు. డ్రైనేజీల అవసరం ఉన్న మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో డ్రైనేజీల సమస్యలు మరుగున పడేశారని ఆరోపించారు. ఇప్పటికైనా వార్డుల్లో సీసీ రోడ్డు నిర్మించాలని అలాగే సమస్యలని పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.గతంలో ఎన్నోసార్లు మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాలు అందించిన అధికారులు స్పందించిన పాపాన పోలేదని ఆరోపించారు. లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు శేఖర్,యూనస్,శీను,సమీర్, రాము పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం వేడుకలు

ఎన్ఎస్యుఐ ఆధ్వర్యంలో

ఆత్మకూర్, నవంబర్ 11 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణ కేంద్రంలో గాంధీ చౌరస్తాలో సోమవారం రోజు జాతీయ విద్యా దినోత్సవం పురస్కరించుకొని స్వాతంత్ర సమరయోధుడు తొలి భారత విద్యాశాఖ మంత్రి భారతరత్న గ్రహీత మౌలానా అబుల్ కలాం ఆజాద్ 136వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మైనార్టీ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం వారి ఆశలను కొనసాగిస్తామని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ మాజీమండల అధ్యక్షులు రహమతుల్లా మాట్లాడుతూ ఆజాద్ జీవితాన్ని మానవ జీవితంలో స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని తెలిపారు అదేవిధంగా ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ మాట్లాడుతూ విద్యాసంస్థల్లో ఎన్నో ఎనలేని సేవలు మరియు యూనివర్సిటీని భారతదేశానికి పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి ఆయన అని ఆయన సేవలను వారు కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాయచూర్ పరమేష్,పట్టణ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు, మక్తల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజ్ యాదవ్, నాయకులు షబ్బీర్ అలీ, ఇమ్రాన్, ఉస్మాన్, ఫిరోజ్, జావిద్, తదితరులు పాల్గొన్నారు.

చిన్న పత్రికల ఎంపానెల్మెంట్ వెంటనే చేపట్టాలి

- ఎన్యుజె జాతీయ ఉపాధ్యక్షుడు పురుషోత్తం నారగౌని

- తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కమిటీ ఎన్నిక

TSJU - NUJ (I) REGD: H-116

కామారెడ్డి జిల్లా, నవంబర్ 11 (తీన్మార్ న్యూస్): రాష్ట ఆవిర్భావం కోసం అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రావడంలో కీలక పాత్ర పోషించిన చిన్న పత్రికలు (స్థానిక పత్రికల) సమస్యల పై ప్రభుత్వం వెంటనే స్పందించి గత ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఎంపానెల్మెంట్ వెంటనే చేపట్టి ఋణభారంతో బ్రతుకులీడుస్తున్న పాత్రికేయులను ఆదుకోవాలని జాతీయ జర్నలిస్ట్ యూనియన్ (ఎన్.యు.జె. (ఐ) జాతీయ ఉపాధ్యక్షుడు పురుషోత్తం నారగౌని అన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ కామారెడ్డి జిల్లా కమిటీ ఎన్నిక రాష్ట్రం ప్రధాన కార్యదర్శి శ్రీ తోకల అనిల్ కుమార్ అధ్యకతన సోమవారం రోజున జిల్లా కేంద్రంలో జరిగినది. ఈ కార్యక్రమానికి ఎన్. యు. జె. జాతీయ ఉపాధ్యక్షుడు పురుషోత్తం నారగౌని ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ప్రజాస్వామ్య విలువలు కాపాడడం లోనూ అలాగే ప్రజా సమస్యలు వెలుగులోకి తీసుకురావడమే కాకుండా వాటి పరిష్కారానికి కూడా కృషి చేస్తున్న చిన్న పత్రికల పరిస్థితి చాలా దయనీయంగా ఉందన్నారు. గత ప్రభుత్వం ఎన్నో ప్రమాణాలు చేసినప్పటికీ ఒక్కటి అమలుకు నోచుకోలేదని వందలాది చిన్న పత్రికలు ఎమ్పనెల్మెంట్ లేక ప్రభుత్వ ప్రకటనలు రాకపోవడంతో ఆయా పత్రికల యాజమాన్యాలు దుర్భర పరిస్థితి ఎరుకొంటున్నాయని వీటి గురించి అన్నీ విషయాలు స్పష్టంగా తెలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే వీటిని ఆదుకొని తెలంగాణ అస్తిత్వాన్ని నిలబెట్టాలని అన్నారు. ప్రభుత్వం వెంటనే పట్టించుకుని, ఆర్థిక సహాయ ప్యాకేజీలను ప్రకటించాలని ఆయన కోరారు. అలాగే తెలంగాణ మీడియా పాలిసినీ ప్రకటిండం, తెలంగాణ ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఇంకా, తెలంగాణ భూమి పుత్రులైన పాత్రికేయులకు మాత్రమే ఇళ్ల స్థలాలు కేటాయించాలని వారు తమ జీవితాన్ని పత్రికా రంగానికి అంకితం చేసి, ప్రజల గొంతుకగా నిలుస్తున్నారన్నారు. అలాగే జర్నలిస్టు స్కీమ్ లలో యూనియన్ల పాత్రను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టి. ఎస్. జె. యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న యూనియన్లు జర్నలిస్టుల సంక్షేమం కోసం కాకుండా తమ వ్యక్తిగత ప్రయోజనాలకే పరిమితమయ్యాని అలా కాకుండా తాము ఒక ప్రత్యామ్నాయ జర్నలిస్టు ఉద్యమ నిర్మాణానికి శ్రీకారం చూట్టామని అన్నారు. ఇంకా ఈ సమావేశంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బాపిరెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు కే శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు కామారెడ్డి జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షుడిగా బోకల వేణు, ఉపాధ్యక్షులుగా నిస్సి సామ్ సన్ , కుంటోళ్ల యాదయ్య, సాయిబాబా, ప్రధాన కార్యదర్శిగా రావులపల్లి మధు, సంయుక్త కార్యదర్శిగా బాలవంతుల శ్రావణ్, కోశాధికారి గా సాంకే నారాయణ, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిగా కాంబ్లే బాలాజీ, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏం. డి. ఇలియాస్, సంయుక్త కార్యదర్శిగా సీనియర్ పాత్రికేయులు కౌసర్ అలీ ఎన్నికయ్యారు.

వికారాబాద్ కలెక్టర్ మీద తీవ్రంగా ఖండిస్తున్నాం

- ఎం. సంపత్ రావు, అధ్యక్షులు, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్

ములుగు, నవంబర్ 11 (తీన్మార్ న్యూస్): విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ కలెక్టర్ శ్రీ ప్రతీక్ జైన్ ఐఏఎస్ ని కొంతమంది రైతుల పేరు మీద జరిపిన దాడికి మరియు కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ యొక్క ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి మీద జరిగిన దాడిని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం తీవ్రంగా ఖండిస్తున్నామని దీనికి నిరసనగా వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా రేపు 12 .11. 2024 నాడు జిల్లా జిల్లా అధికారులు మరియు ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు అయ్యి నిరసన చేపడతారని, దోషులు ఎంతటి వారైనప్పటికీ చట్ట పరిధిలో శిక్షలు విధించాలని జిల్లా అత్యున్నత అధికారైన కలెక్టర్ ప్రతీక్ మీద జరిగిన దాడి పట్ల ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకోవాలని ప్రజాసేవలో ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నప్పటికీ వాటిని పరిష్కరించుకునే మార్గం ప్రజాస్వామ్య బద్దంగా ఉండాలి అంతే గాని చట్టాన్ని తమ చేతిలో తీసుకొని అధికారుల మీద దాడులు చేయడం హేయమైన చర్యని దానిని టీజీవో సంఘం తీవ్రంగా ఖండిస్తున్నదని, ప్రభుత్వ అధికారులు మరియు ఉద్యోగులు ప్రజలకు సేవ చేయడానికే ఉన్నారని, వారు ప్రజల అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి వాటి పరిష్కారానికి చట్ట పరిధిలో పనిచేస్తారు. కానీ కొంతమంది సంఘ వ్యతిరేక శక్తుల మాటలను నమ్మి అధికారులమీద దాడిచేయడం తగదని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు యం. సంపత్ రావు తెలియచేస్తా ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. దీనితోపాటు జిల్లా కార్యదర్శి కందుల జీవన్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ ఆర్ రామకృష్ణ, కోశాధికారి ప్రకాష్ రెడ్డి, ఉపాధ్యక్షులు కే.కొమురయ్య, బి శ్రీనివాస్, శిరీష, వెంకటరమణ, రఫీక్, రహీం, రంజిత్ తదితర సంఘ నాయకులు తీవ్రంగా ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు.

అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 11 (తీన్మార్ న్యూస్): అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు, నూతన భవనాలు నిర్మాణానికి ప్రతిపాదనలు అందజేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో యాస్పి రేషన్ లక్ష్యాల సాధనపై విద్యా, వైద్య, సంక్షేమ, వ్యవసాయ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా అభివృద్ధిలో అగ్రగామగా నిలిచి దేశానికి రోల్ మోడల్ గా ఉండాలని ఆయన సూచించారు. పారమీటర్స్ పై అధికారులు క్షేత్రస్థాయిలో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ అభివృద్ధిని పరుగులు పెట్టించాలని ఆయన పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజల అవసరాలకు ఏం కావాలో అధికారులకు సంపూర్ణమైనటువంటి అవగాహన ఉండాలని అట్టి నివేదికలను తనకు అందజేయాలని కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధుల మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రతి గర్భిణీ ఆరోగ్యంగా ఉండాలని గర్భ నిర్ధారణ జరిగిన నాటి నుండే ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ రిజిస్ట్రేషన్ చేయాలని తెలిపారు. ఆరోగ్యవంతమైన బిడ్డ జన్మిస్తేనే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు. చిన్నారుల గర్భిణీల బాలింతల వివరాలను నమోదు చేస్తూ ఎప్పటికప్పుడు ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలని చెప్పారు. జిల్లాలో యాస్పిరేషన్ పారామీటర్లు 95 శాతంపైగా నమోదులు చేస్తున్నారని అభినందించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి చర్యలు చేపట్టాలో అధికారులు సూచనలు చేయాలని సూచించారు. చిన్నారులకు చిరుధాన్యాలతో కూడిన ఆహారాన్ని అందించేందుకు గణపురం మండలం చెల్పూర్ లో మిల్లెట్ కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీ యమని తెలిపారు. భూసార పరీక్షలు నిర్వహిస్తూ భూమిని బట్టి పంటలు సాగు చేపట్టేందుకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపెట్టాలని తెలిపారు. సంప్రదాయ. పంటల సాగుకు స్వస్థి చెప్పి మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటల సాగుకు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. మార్పిడి విధానం ద్వారా మాత్రమే అధిక దిగుబడి వస్తుందని అన్నారు. గిరి వికాసం క్రింద 186 సర్వీసులు మంజూరు చేశామని అలాగే మరొక 136 సర్వీసులు మంజూరు చేయాల్సి ఉందని తక్షణ మంజూరుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతు సంఘాలు ఏర్పాటు ద్వారా రైతులను గ్రూపులుగా ఏర్పాటు చేసి పంట సాగుపై రైతులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. అన్ని పాఠశాలలో మరుగుదొడ్లు, మంచినీరు, విద్యుత్ వంటి సదుపాయాలు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. పారామీటర్లు లక్ష్య సాధనలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ను ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఇండికేటర్లు నూరు శాతం సాధించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. 30 ఏళ్లు పైబడిన వాళ్లందరికీ మధుమేహ, బీపీ పరీక్షలు నిర్వహిస్తూ ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపడతున్నట్లు తెలిపారు. బిపి, మధుమేహ పరీక్షలు నిర్వహిస్తూ వారిని ఫాలోఅప్ చేస్తూ వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. అంబా కార్డులు జనరేట్ చేస్తూ నిరంతర పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్టడీ సర్కిల్ లకు సొంత భవనాలు నిర్మించాలి

హనుమకొండ, నవంబర్ 11 (తీన్మార్ న్యూస్): నిరుద్యోగ యువతకు కోచింగ్ ఇవ్వడం కోసం ఏర్పాటుచేసిన స్టడీ సర్కిల్ లకు సొంత భవనాలను ఏర్పాటు చేయాలని కోరుతూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, కార్యదర్శి డి. తిరుపతి సహాయ కార్యదర్శి ఓ. చిరంజీవి, హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు వినతి పత్రం అందజేశారు. స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసిన వాటికి సొంత భవనాలు మంజూరు చేయకపోవడంతో అద్దె భవనాలలో నిరుద్యోగ యువకులు కోచింగ్ తీసుకోవడానికి వచ్చిన వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అందులో కోచింగ్ ఇచ్చే వారికి వేతనాలు తక్కువగా ఇస్తున్నారు, వేతనాల్లో అసమానతను పాటిస్తున్నారు, విద్యార్థులకు అందించే భోజనం నాణ్యత పాటించకుండా, టెండరు కాంట్రాక్టర్కు ఇవ్వడంతో నాసిరకమైన బియ్యాన్ని వండుతున్నారు, హాస్టల్లో విద్యార్థులకు సన్న బియ్యం అందించినట్లుగానే, స్టడీ సర్కిల్ కు సన్నబియ్యం ప్రభుత్వమే సరపర చేయాలని, ప్రతి సంవత్సరం ఒకే బ్యాచ్ కి కోచింగ్ ఇవ్వకుండానే, రెండు బ్యాచ్లకు కోచింగ్ ఇవ్వాలని, స్టడీ సర్కిల్ సిబ్బందికి కనీస వేతనాలు ఇవ్వాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ గురుకులాలకు సొంత భవనాలను నిర్మించాలని వినతి పత్రంలో కోరారు.

ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 11 (తీన్మార్ న్యూస్): భారతరత్న పురస్కార గ్రహీత, కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి అబ్దుల్ కలాం ఆజాద్ 136 వ జయంతి వేడుకలను జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ విద్యా వ్యవస్థను తీర్చిదిద్దిన వ్యక్తి, పరిపాలన దక్షకుడు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ అని అన్నారు. 11 ఏళ్లు విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ ఎనలేని సేవలు అందించి, జాతీయ విద్యా విధానం అమలు చేశారన్నారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపు కానీ ఏటా 11వ తేదీన జాతీయ విద్య దినోత్సవం నిర్వహిస్తున్నట్లు వివరించారు. స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న మైనార్టీ వర్గాల్లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ అగ్రస్థానంలో నిలుస్తారన్నారు. రచయితగా, కవిగా, తత్వవేత్తగా, విద్యావేత్తగా మరియు రాజకీయవేత్తగా అనేక సేవలందించారన్నారు. ఆజాద్ మైనార్టీ అభ్యున్నతికి చేసిన సేవలనుఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి శ్రీనివాస్,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్కువగా ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలి

కమిషనర్ ఆర్. వి. కర్ణన్, ఐఏఎస్ ఆదేశాలు

హనుమకొండ జిల్లా, నవంబర్ 11 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో ఇంకా ఎక్కువగా ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, నాణ్యమైన సేవలను అందించాలని కమిషనర్, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆర్. వి. కర్ణన్, ఐఏఎస్ ఆదేశించారు. ఈరోజు హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ముందుగా ప్రసూతి ఆసుపత్రిలోని స్కానింగ్ సెంటర్ ను సందర్శించి రోజుకు ఎన్ని టిఫా స్కానింగ్, గైనిక్ స్కాన్ లు చేస్తున్నది తెలుసుకొని వివరాలను టీ డయాగ్నస్టిక్ హబ్ పోర్టల్లో నమోదు చేయాలన్నారు. అనంతరం లేబర్ రూమ్, ఆపరేషన్ థియేటర్, ఫార్మసీ, ల్యాబ్, వార్డు, నవ జాత శిశువు సంరక్షణ కేంద్రం, మిల్క్ బ్యాంకు, ఐసీటీసీ సెంటర్ లను సందర్శించారు. ఆపరేషన్ థియేటర్ మరియు లేబర్ రూంలో ఉన్న వసతులను, పరికరాలను, గైనకాలజిస్టులు, అనస్తీషియా లు ఎంతమంది అందుబాటులో ఉన్నారని, ప్రతి రోజు ప్రసవాలు మరియు ఇతర ఆపరేషన్ లు ఎన్ని జరుగుతున్నాయో తెలుసుకున్నారు. కె షీట్ లను, ఇతర రికార్డులను పరిశీలించారు. వార్డు లను సందర్శించి పేషెంట్లతో మాట్లాడి అందుతున్న సేవల తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. మెడికల్ స్టోర్ లో అందుబాటులో ఉన్న మందుల వివరాలను తెలుసుకొని అందుబాటులో లేని మందుల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి గర్భిణీ పిహెచ్సి నుండి జిఎంహెచ్ కు 3 వ, 4 వ చెక్అప్ పరీక్షలకు వచ్చేలా ఆశాలు, ఏఎన్ఎం లు చూడాలన్నారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. విధుల్లో ఉన్న పీజీ విద్యార్థులు, శిక్షణలో ఉన్న నర్సింగ్, పారామెడికల్ విద్యార్థులతో మాట్లాడారు. ఆశాలు, ఏఎన్ఎం లతో సమావేశం నిర్వహించి ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓ కు సూచించారు. వైద్యులు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి గైర్హాజరైన, సెలువులో ఉన్న వారి వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య, సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, పీఓడిటిటి డాక్టర్ కే. లలితాదేవి, ప్రొఫెసర్ రాజ్య లక్ష్మి, ఆర్ఎంఓ డాక్టర్ అంబరీశ్, పీఓఎంసిహెచ్ డాక్టర్ నాగ రాజు, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయంలో జాబ్ మేళ

మహబూబాబాద్ జిల్లా ,నవంబర్ 11 (తీన్మార్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో కిమ్స్ ఫౌండేషన్, రీసర్చ్ సెంటర్, హైదరాబాద్ ద్వారా అర్హత కల్గిన అభ్యర్థులకు ఉచిత శిక్షణ మరియు ఉపాధి అవకాశాలను అందించుటకు గాను తేది: 13.11.2024 న జిల్లా ఉపాధి కార్యాలయం లో జాబ్ మేళ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి.రజిత నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

కోర్సుల వివరాలు :

జనరల్ డ్యూటీ అసిస్టెంట్: మెడికల్ టర్మినాలజి, హ్యూమన్ అనాటమీ, %ఽ% ఫిజియాలజీ, పేషంట్ కేర్ సర్వీసెస్, ల్యాబ్ డెమాన్స్టేషన్, ప్రథమ చికిత్స, బేసిక్ కంప్యూటర్ నాలెడ్జ్,, యం.యస్, ఆఫీస్, ఇంగ్లీష్ టైపింగ్ స్కిల్స్, ఇంటర్నెట్ కాన్సెప్ట్, సాఫ్ట్ స్కిల్స్ %ఽ% ఇంటర్వ్యూ స్కిల్స్ మొదలగునవి నేర్పించబడతాయన్నారు.

అర్హత : యస్.యస్.సి పాస్ లేదా ఇంటర్ పాస్/ఫెయిల్,

వయసు : 18-29

శిక్షణ కాలం: 3 నెలలు

హాస్పిటల్ బిల్డింగ్ ఎగ్జిక్యూటివ్:

మెడికల్ టర్మినాలజి, అబ్రివేషన్స్, ఔట్ పేషంట్ బిల్లింగ్ ప్రాసెస్, ఇన్ పేషంట్ బిల్లింగ్ ప్రాసెస్, క్యాష్ %ఽ% ఇన్సూరెన్స్ బిల్లింగ్ ప్రాసెస్, సాఫ్ట్ వేర్ ఆక్సెస్, బేసిక్ కంప్యుటర్ నాలెడ్జ్, యం.యస్.ఆఫీస్, ఇంగ్లీష్ టైపింగ్ స్కిల్స్, ఇంటర్నెట్ కాన్సెప్ట్, వర్క్ ప్లేస్ రెడినెస్, సాఫ్ట్ స్కిల్స్ %ఽ% ఇంటర్వ్యూ స్కిల్స్ మొదలగునవి నేర్పించబడునన్నారు.

అర్హత :

ఏదైనా డిగ్రీ.

వయసు : 18-29

శిక్షణ కాలం: 3 నెలలు

పైన తెలిపిన రెండు కోర్సులకు స్త్రీలకు ఉచిత శిక్షణ తో పాటు ఉచిత భోజన వసతి సదుపాయం కల్పించబడును, పురుషులకు ఉచిత శిక్షణ మాత్రమె ఇవ్వబడునన్నారు.

కోర్సు పూర్తైన అనంతరం సర్టిఫికేట్ తో పాటు హాస్పిటల్స్ లో ఉద్యోగం కల్పించబడునని తరువాత అదే హాస్పిటల్ లో ప్లేస్ మెంట్ ఇవ్వబడునని లేదా అభ్యర్థి తన ఇష్టం వచ్చిన హాస్పిటల్ లో ప్లేస్ మెంట్ పొందవచ్చునని అన్నారు. అర్హత, ఆసక్తి కల్గిన అభ్యర్థులు తేది: 13.11.2024 న ఉదయం 10.30 గం.ల నుండి మధ్యాన్నం 2.00 గం.ల వరకు జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయం రూమ్ నెంబర్ 25, రెండవ అంతస్తు, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (నూతన కలెక్టరేట్), కురవి రోడ్, మహబూబాబాద్ లో జరుగు జాబ్ మేళాకు తమ విద్యార్హతల సర్టిఫికెట్లు, ఆధార్ కార్డ్ , 2 కలర్ పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు తో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని జిల్లా ఉపాధి అధికారి పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 8019816641, 8247255859, 6300061059 సంప్రదించి వివరాలు పొందవచ్చు.

ఎస్బిఐ ఫీల్డ్ ఆఫీసర్ రైతులకు ఇబ్బంది కలిగిస్తున్నారు

- రైతులకు ఇబ్బంది కలిగిస్తే సహించేది లేదు కాంగ్రెస్ నాయకులు హెచ్చరిక



STATE BANK OF INDIA
AGRICULTURE COMMERCIAL BRANCH ATMAKUR

ఆత్మకురు, నవంబర్ 11 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూర్ మున్సిపల్ కేంద్రంలో ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ తో సోమవారం రోజు ఆత్మకూరు మండల కాంగ్రెస్ నాయకులు సమావేశం అయ్యారు రుణమాఫీ ఆలస్యం గురించి బ్యాంకు వారి నుంచి ఆరా తీశారు. ఫీల్డ్ ఆఫీసర్ వల్ల రైతుల చాలా ఇబ్బంది పడుతున్నారు అంటూ ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ కు వినిపించారు దేశ చరిత్రలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి రైతు జీవితాలు వెలుగుని తీసుకొచ్చారని రుణమాఫీ అయిన రైతులందరికీ వెంటనే కొత్త రుణాలు ఇచ్చి అండగా నిలవాలని కోరారు బ్యాంకుల్లో రుణాలు మాఫీ అయినా రైతులకు ఇబ్బందులకు గురిచేస్తుందంటూ ప్రతినిత్యం ఆరోపణలు వినిపిస్తున్నాయని వారుఅసహన వ్యక్తం చేశారు.అన్నం పెట్టే రైతుకు ఇబ్బందులకు గురి చేస్తే సహించేదే లేదని రుణమాఫీ అయిన ప్రతి రైతులందరికీ వెంటనే కొత్త రుణాలు ఇవ్వాలని సూచించారు. కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్లు రైతులకు ఇబ్బంది పెడుతున్నారని అలాగే కొన్ని సాంకేతిక కారణాలవల్లరుణమాఫీ విషయంలో కొద్దిగా ఆలస్యం జరుగుతుందని రైతులందరికీ రుణమాఫీ చేస్తామని అన్నారు వచ్చే మంగళవారం లోపు రుణమాఫీ కాయలైతే మాకు వచ్చిన లిస్టు ప్రకారం రైతులందరికీ రుణమాఫీ చేస్తామని బ్యాంకు మేనేజర్ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్, మనివర్ధన్ రెడ్డి, ఎండి.రఫిక్,మాజీ ఉపసర్పంచ్ గంగాధర్, నాగేశ్వర్, షంషీర్, ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఘనంగా అబుల్ కలాం ఆజాద్ 136వ జయంతి వేడుకలు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 11 (తీన్మార్ న్యూస్): భారతరత్న పురస్కార గ్రహీత, కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ 136వ జయంతి వేడుకలను జిల్లా బిసి వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ విద్యా వ్యవస్థను తీర్చిదిద్దిన గొప్ప వ్యక్తి, పరిపాలన దక్షకుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహస్తున్నట్లు తెలిపారు. 11 ఏళ్ల విద్యాశాఖ మంత్రిగా దేశ ప్రజలకు ఆజాద్ ఎనలేని సేవలు అందించారని ఆయన సేవలు కొనియాడారు. అబుల్ కలాం ఆజాద్ జాతీయ విద్యా విధానం అమలు చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. అబుల్ కలాం ఆజాద్ సేవలకు గుర్తింపుగా ప్రతి సంవత్సరం నవంబర్ 11వ తేదీన జాతీయ విద్యా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు వివరించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో మైనార్టీ వర్గాల్లో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ అగ్రస్థానంలో నిలుస్తారన్నారు. రచయితగా, కవిగా, తత్వవేత్తగా, విద్యావేత్తగా మరియు రాజకీయవేత్తగా అనేక సేవలందించారన్నారు. ఆజాద్ మైనార్టీ అభ్యున్నతికి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, బిసి సంక్షేమ అధికారి శైలజ, జిల్లా అధికారులు, మైనార్టీ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టుల కదలికలపై డీజిపి సమన్వయ సమావేశం

COORDINATION MEETING
ON
LEFT WING EXTREMISM

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవంబర్ 11 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర డిజిపి డా.జితేందర్ ఐపిఎస్ గారు హైదరాబాదు నుండి సారపాక ఐటీసి గెస్ట్ హౌస్ నకు చేరుకున్నారు. డీజిపితో పాటు డీజీపీ ఇంటిలిజెన్స్ శివధర్ రెడ్డి ఐపీఎస్,మల్టీ జోన్-1 ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి ఐపిఎస్ లు కూడా ఈ పర్యటనలో పాల్గొన్నారు. వీరితో పాటు ఇతర సిఆర్పిఎఫ్ అధికారులు మరియు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్, ములుగు జిల్లా ఎస్పీ డా.శభరీష్ ఐపిఎస్, భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే ఐపిఎస్,గ్రేహౌండ్స్ ఎస్పీ రాఘవేందర్ రెడ్డి మరియు ట్రైనీ ఐపిఎస్ లు కూడా పాల్గొన్నారు. ముందుగా సమన్వయ సమావేశానికి విచ్చేసిన డీజిపిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ స్వాగతం పలికారు. అనంతరం పాల్గొన్న అధికారులతో సమన్వయ సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న అధికారులందరూ ప్రస్తుతం సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల కదలికలపై ప్రస్తుత స్థితిగతులను డీజిపికి వివరించారు.ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుని, అభివృద్ధి నిరోధకులుగా మారిన మావోయిస్టుల వలన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తెలంగాణ-ఛత్తీస్గఢ్ రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో పనిచేసే అధికారులు తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. పొరుగు రాష్ట్రాల సరిహద్దు అధికారులతో సమన్వయం పాటిస్తూ పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. కాలం చెల్లిన సిద్ధాంతాలతో అమాయకులైన ఆదివాసీలను అభివృద్ధికి, సంక్షేమానికి దూరం చేస్తూ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ అగ్రనాయకులు తమ పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు విద్య, వైద్యం, రవాణా మరియు ఇతర సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తున్నాయని అన్నారు.కానీ మావోయిస్టు పార్టీకి చెందిన అగ్రనాయకులు తమ ఉనికిని చాటుకోవడానికి ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ, అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకుంటూ దుశ్చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. అనంతరం డిజిపితో పాటు అధికారులందరూ భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామిని దర్శించుకున్నారు.

సమగ్ర కుటుంబ సర్వేపై సందేహాలు వద్దు

జిల్లా కలెక్టర్. డాక్టర్ సత్య శారదా

24వ డివిజన్లో సర్వే తీరును పరిశీలించిన కలెక్టర్

వరంగల్ జిల్లా, నవంబర్ 11 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ కులగణన సర్వేపై సందేహాలు, అపోహలు అవసరం లేదని, ప్రజలు సర్వే ప్రక్రియలో భాగస్వాములై తమ వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సూచించారు. సోమవారం వరంగల్ నగరం జిడబ్ల్యుఎంసీ లోని 24వ డివిజన్ ఫాటక్ మోహల్లా, ఎల్లంబజార్ లలో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే తీరును క్షేత్ర స్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి సమాచారం సేకరిస్తున్న తీరును, నిర్ణీత ఫారాలలో ఆయా కోడ్ ల వారీగా వివరాలు నమోదు చేస్తున్న విధానాన్ని గమనించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ ఇంటింటి కుటుంబ సర్వేలో సమగ్ర సమాచారాన్ని సేకరించాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి సేకరించిన సమాచారం గోప్యంగా ఉంచడం జరుగుతుం దని అన్నారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా జిల్లాలో సమగ్ర ఇంటింటి సర్వే కొనసాగుతోందని, ప్రజల నుండి సేకరించిన సమాచారాన్ని డేటా ఎంట్రీ ఆపరేటర్ల ద్వారా ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేసేవిధంగా చర్యలు తీసుకున్నామన్నారు.కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ రామిరెడ్డి, సిపిఓ గోవిందరాజన్, ఉప కమిషనర్ కృష్ణారెడ్డి, ఆర్ ఓ షాజాదిబేగం, ఆర్ ఐ సోహైల్, గణకులు తదితరులు ఉన్నారు.

ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలో సత్వర చర్యలు చేపట్టాలి

రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య

హనుమకొండ జిల్లా, నవంబర్ 11 (తీన్మార్ న్యూస్): ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలో అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని, 15 రోజుల్లో పరిష్కరించి వాటి నివేదిక అందజేయాలని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో భూ, అట్రాసిటీ సమస్యలపై రెవెన్యూ, పోలీస్, సాంఘిక సంక్షేమ, ఇతర శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. కాన్ఫరెన్స్ హాలులో దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలను చల్లి అంజలి ఘటించారు. సమావేశానికి వచ్చిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ భక్తి వెంకటయ్యకు జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా వరంగల్ కమిషనరేట్ పరిధిలో నమోదైన అట్రాసిటీ కేసులు, వాటి పురోగతి వివరాలను డిసిపిలు రవీందర్, సలీమా, ఏసీపీలు తిరుమల్, దేవేందర్ రెడ్డి, తిరుపతి, కిషోర్ కుమార్, కమిషన్ ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన పలు భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల గురించిన వివరాలను కమిషన్ ఛైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల పరి ష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు ఛైర్మన్ ను కోరారు. ఈ సందర్భంగా భూ వివాదాలకు సంబంధించిన కేసులు, అట్రాసిటీ కేసుల పరిష్కారం ఎన్ని రోజుల్లో జరుగుతుందని హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, పోలీస్ అధికారులను ఛైర్మన్ అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో ఎంతమంది బాధితులకు పరిహారం అందిందని వివరాలను జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి శ్రీలతను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలన్నారు. త్వరితగతిన కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. హసన్ పర్తి మండలం మునిపల్లి లో దళితుల భూమి సమస్యకు సంబంధించి వారం రోజుల్లో నివేదిక ను తమకు అందజేయాలన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలను తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. అదేవిధంగా ప్రతి నెల చివరి వారంలో సివిల్ రైట్స్ డే తప్పకుండా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ కు సూచించారు. గ్రామాలలో నిర్వహించే సివిల్ రైట్స్ డే కు అన్ని కులాలు హాజరయ్యేలా అధికారులు చూడాలన్నారు. సివిల్ రైట్స్ డే నిర్వహణ కు సంబంధించి సంవత్సర కాలానికి తహసీల్దార్, ఎస్సై కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. సివిల్ రైట్స్ డే అవగాహన కార్యక్రమాల్లో భాగంగా భూ సమస్యలు, మూఢనమ్మకాలు, తదితర సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సివిల్ రైట్స్ డే ను నిర్వహించకపోతే చర్యలు ఉంటాయన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల బాధితులకు పరిహారం అందే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. భూముల సమస్యలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుని ఎస్సీ ఎస్టీలకు న్యాయం చేయాలన్నారు.

బాధిత ఎస్సీ ఎస్టీలకు కమిషన్ అండగా నిలుస్తుందన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం అందరికీ అండగా ఉంటుందన్నారు. అదేవిధంగా వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు ఎస్సీ ఎస్టీ స్టడీ సర్కిల్స్ లో నెలకొన్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. మెస్ చార్జీలు పెంచినందుకు ముఖ్యమంత్రికు ధన్యవాదాలు. ఎస్సీ ఎస్టీ కేసులు పెండింగ్ లో ఉండకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 18వ తేదీన ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి ఎస్సీ ఎస్టీ కేసుల విషయంపై మాట్లాడనున్నట్లు తెలిపారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ రాజ్యాంగబద్ధ కమీషన్ అని పేర్కొన్నారు. వివిధ సమస్యలపై పోలీస్ స్టేషన్లకు వచ్చే ఎస్సీ ఎస్టీల సమస్యలను పోలీసులు ఓపికగా వినాలన్నారు. రాష్ట్రంలో . ప్రభుత్వము, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్నేహపూర్వక పోలీసింగ్ ను అమలు చేస్తున్నారని అన్నారు. అట్రాసిటీ కేసులు పెండింగ్లో ఉండకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో కేసు తీవ్రతను బట్టి స్టేషన్ బెయిల్ ఇవ్వాలని పోలీసు శాఖకు సూచించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలతోనే ఎస్సి, ఎస్టి లకు సంబంధించిన భూ వివాద సమస్యలు, అట్రాసిటీ కేసులకు పరిష్కారం లభిస్తుందని ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ జిల్లాలో నమోదైన మొత్తం 21 కేసులపై తహసీల్దారుల నుండి ప్రాథమిక నివేదికలు అందాయని, వాటిపై 15 రోజులలో సమగ్ర నివేదికను కమిషన్ కు అందజేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు నునావత్ రాంబాబు నాయక్, రేణికుంట్ల ప్రవీణ్ కుమార్, జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు పుట్ట రవి, జవహర్ లాల్ నాయక్, చుంచు రాజేందర్, రడపాక పరంజ్యోతి, సింగారపు రవి ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, తహసీల్దార్లు, ఎస్సీ ఎస్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

శ్రీ బక్కి వెంకటయ్య గారికి
స్వాగతం-సుస్వాగతం

బాధితునికి సెల్ ఫోన్ అప్పగింత

GANA STATE POLICE
Atmakur PS
the Last Co

సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్ ఫోన్ రికవరీ

ఆత్మకూర్, నవంబర్ 11 (తీన్మార్ న్యూస్): వనపర్తిజిల్లా ఆత్మకూర్ మండలం మూలముల గ్రామానికి చెందిన సీ. కిరణ్ కుమార్ అక్టోబర్ 19వ తేదీన మూలమల గ్రామంనుండి ఆత్మకూర్ మండలానికి వస్తుండగా మార్గమధ్యంలో తన యొక్క మొబైల్ ఫోన్పోగొట్టుకోవడం జరిగింది వెంటనే ఆత్మకూరుపోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా వెంటనేస్థానిక ఆత్మకూర్ పోలీసుల సహాయంతో సీఈఐఆర్ నూతన పోర్టల్ లో అప్లై చేయగాఆత్మకూర్ సబ్ ఇన్స్పెక్టర్ నరేందర్ ఆధ్వర్యంలో సిఈఐఆర్ పోర్టల్ ద్వారా బాధితురాలకిఫోన్ ని సోమవారం రోజురోజు ఆత్మకూఈ పోలీసులు ట్రస్ట్ చేసి రికవరీ చేసి బాధితునికిఎస్సై నరేందర్ మొబైల్ ఫోన్ అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ నరేందర్ మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా తమ సెల్ ఫోన్ ని ఎవరైనాదొంగలించినా లేదా పోగొట్టుకున్నట్లయితే వారు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా అట్టి నెంబర్ను https://www.ceir.gov.in వెబ్ సైట్ లోకివెళ్లి అందులో పూర్తి వివరాలు పొందుపరచాలనిఅలా చేసినట్లయితే త్వరగా వారి మొబైల్స్ నిపట్టుకోవడం జరుగుతుందని కావున ప్రజలు సిఈ ఐ ఆర్ నూతన అప్లికేషన్ ను సద్వినియోగంచేసుకోవాలని తెలియజేశారు.

ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం

– జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ జిల్లా, నవంబర్ 11 (తీన్మార్ న్యూస్): సోమవారం, జిల్లాలోని జాఫర్ గడ్ మండలంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ధాన్యం కొనుగోలు కేంద్రాలు, సమగ్ర కుటుంబ సర్వే నిర్వహణ తీరు, కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయం, ఆసుపత్రులను సందర్శించి, పరిశీలించారు. జాఫర్ గడ్ మండలంలోని తిమ్మంపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, ధాన్యం కొనుగోళ్ళను పరిశీలించారు. తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి అదే రోజు తరలించాలన్నారు. ధాన్యం తూకంలో కోతలు విధిస్తే అధికారుల దృష్టికి తీసుకురావాలని, అటువంటి చర్యలకు పాల్పడే వారిపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామన్నారు. కేంద్రంలోని సన్నరకం ధాన్యం రైతులతో మాట్లాడారు. సన్న రకం ధాన్యాన్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం క్వింటాకు రూ. 500 బోనస్ ప్రకటించిందన్నారు. అలాగే రూ. 2 లక్షల రుణ మాఫీపై రైతుల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. రుణమాఫీలో కుటుంబంలోని మహిళా రైతుకే ప్రాధాన్యత ఉంటుందన్నారు. రూ. 2 లక్షలకు పైగా రుణం తీసుకొని ఉన్న వారు, అందులోని రూ. 2 లక్షలు కాకుండా పై చిలుకు మొత్తం రుణాన్ని చెల్లిస్తే రూ. 2 లక్షల రుణ మాఫీ వర్తిస్తుందన్నారు. కాంటాకు ముందే ఓపిఎంఎస్ లో రైతులు, ధాన్యం వివరాలు నమోదు చేసుకొని, కాంటా పూర్తవ్వగానే ట్రాక్ షీట్ అప్ లోడ్ చేసుకొని ధాన్యాన్ని వెంటనే తరలించాలన్నారు. ఓపిఎంఎస్ లో ఆయా రైతుల వివరాల నమోదు ద్వారానే రైతుల ఖాతాలో డబ్బులు వేగంగా జమ అవుతాయన్నారు. అనంతరం కేజీబీవీని సందర్శించారు. హాజరు రిజిస్టర్ పై అధికారి కౌంటర్ సంతకం తప్పనిసరని చెప్పారు. మధ్యాహ్నం భోజన పథకం రిజిస్టర్ లను పరిశీలించారు. తదనంతరం ఏడు, పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. పరీక్షలు సమీపిస్తున్నందున కష్టపడి ఇష్టంతో చదవాలన్నారు. ఏడవ తరగతి విద్యార్థుల పట్ల సైన్సు, సోషల్ సబ్జెక్టులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని, అలాగే పదవ తరగతి విద్యార్థులలో హిందీ, గణితం సబ్జెక్టులపై ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. అదే విధంగా వంట గదిని పరిశీలించారు. తాజా కూరగాయలు, ఆకుకూరలు వండాలని సిబ్బందికి సూచించారు. స్టోర్ రూమ్ ను తనిఖీ చేసి, కందిపప్పు, పల్లీల నాణ్యతను పరిశీలించి, నాణ్యత లేనందున తిప్పి పంపించాలన్నారు. మరుగుదొడ్లు, మూత్రశాలలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం ఆసుపత్రిని సందర్శించి, అవుట్ పేషెంట్ల రిజిస్టర్ను పరిశీలించారు. ఓపి సేవలు మరింతగా పెరగాలని, సబ్ సెంటర్ల వైద్య సిబ్బందితో మాట్లాడాలని డాక్టర్లకు సూచించారు. స్నేక్ బైట్, రేబీస్ ఔషధాలు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాల సంఖ్య పెరగాలని తెలిపారు. టీ హబ్ మిషనరీ మరమ్మతులకు చర్యలు తీసుకుంటామని, శాంపిల్స్ శాతం పెంచాలన్నారు. జాఫర్గడ్ మారుమూల ప్రాంతమని, గిరిజన జనాభా అత్యధికంగా ఉండటంతో పేదలకు వైద్యులు నిత్యం అందుబాటులో ఉండాలన్నారు. వార్డులలోని పేషెంట్ లతో కలెక్టర్ మాట్లాడి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పేషెంట్ ల వారీగా కేస్ షీట్లను పర్యవేక్షించి, వేడి ఆహారం తీసుకోవాలని, అదే విధంగా వేడి చేసి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూడా అందుబాటులో ఉండాలన్నారు. బయోమెట్రిక్ హాజరును ప్రతి రోజు ఉదయం తొమ్మిది గంటల 15 నిమిషములకు పంపించాలన్నారు. కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి రాధా కిషన్, తహసీల్దార్ శంకరయ్య, ఎంపీడీవో సుమన్, కేజీబీవీ ప్రత్యేక అధికారి స్వప్న, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనిత, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి ప్రభుత్వం పై నమ్మకం పెంచాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ జిల్లా, నవంబర్ 11 (తీన్మార్ న్యూస్): సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో పాటు అదనపు కలెక్టర్ ఇన్చార్జ్ విజయలక్ష్మి, ఆర్డీవో ఉమరాణి, డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి గార్లు పాల్గొని ప్రజల సమస్యల పైన వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించడమైనది. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణిలో మొత్తందరఖాస్తులు95 రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరిం చాలని అధికారులను ఆదేశించారు. ఎక్కువగా రెవెన్యూ భూ సంబంధిత సమస్యల పై దరఖాస్తులు రాగా అందులో ఎక్కువ మొత్తం దరఖాస్తులు రెవెన్యూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు 45 వచ్చాయని, కలెక్టరేట్ కి సంబంధించిన దరఖాస్తులు 10, జిల్లా ఉపాధి శాఖకి 6 చొప్పున వచ్చాయని,మిగతావి వివిధ శాఖలకు సంబంధించిన పలు రకాల సమస్యల పైన దరఖాస్తులు వచ్చాయని, వాటిని సంబంధిత శాఖల జిల్లా అధికారులకు ఎండార్స్మెంట్ చేస్తూ తరగతిన పరిష్కరించాలని ఆదేశించడమైనది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వారం వారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా చూడాలని వెంట వెంటనే పరిష్కరించి ప్రజలకు ప్రభుత్వం మీద నమ్మకాన్ని పెంచేదిగా ఉండాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న సహా విద్యార్థులు

దేవరకద్ర, నవంబర్ 11 (తీన్మార్ న్యూస్): స్నేహబంధం మరపురానిది సృష్టిలో అన్నిటినీ మించి అందరిని అలరించే బంధం ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర కీలకం ఆటపాటలు, చిలిపి పనులు కష్టం, సుఖం ఇలాఏదైనా కాని మన వెన్నంటే ఉండి నేనున్నానుఅంటూ ధైర్యం చెప్పేదే ఒక స్నేహం. వనపర్తి జిల్లామదనాపురం మండలంలోని జిల్లా పరిషత్తు స్కూల్ లో 25 సంవత్సరాల తర్వాతఅందరూ ఒకే చోటకు చేరుకొని సోమవారం ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పూర్వ విద్యార్థులుకలుసుకుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించు కున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. చిన్నప్పటి నుండి ఒకే తరగతి గదిలోఉండి విద్యా బోధనలు చేసిన విద్యార్థులు విడిపోయిన 25 సంవత్సరాల తర్వాతపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం లో ఆవిద్యార్థుల ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. ఆనాటి ఉపాధ్యాయులనుశాలువతో ఘనంగా సత్కరించి వారిఆశీస్సులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మహేష్, శ్రీకాంత్, శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, రవికుమార్, చెన్నకేశవులు, శ్వేత, రాధా, ప్రసన్న, మంజుల, ఉమాదేవి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన ఎంఈఓ

సూర్యాపేట, నవంబర్ 11 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా పాలకీడు మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య సోమవారం మండలంలోని శూన్యపాడు గ్రామ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు అందరికీ పలు సూచనలు సలహాలు చేయడం జరిగింది. అనంతరం పాఠశాలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేసి విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించి వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. ప్రాథమిక స్థాయిలో బోధన చేసే ఉపాధ్యాయులనే విద్యార్థుల జీవితాంతం గుర్తుంచుకుంటారని విద్యార్థుల మనసుల్లో ఉపాధ్యాయుడు చోటు సంపాదించేది ఇక్కడే అన్నారు. అలాగే పోషకారలోపం తలెత్తకుండా రుచితో కూడిన పరిశుభ్రమైన భోజనం అందించాలని సూచించారు. మధ్యాహ్న భోజనం రుచి చూసి ఎండీఎంకు సంబంధించిన పాత్రలు చాలా శుభ్రంగా ఉండాలని మెనూ ప్రకారం వంట చేయాలని వారికి తగు సూచనలు చేసినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొంపెల్లి గోపిరెడ్డి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మళ్లీ జలవివాదం

నల్గొండ: తెలుగు రాష్ట్రాల మధ్య మరోసారి జలవివాదం రేగింది. నాగార్జున సాగర్ రైట్ కెనాల్ వాటర్ రీడింగ్ కోసం తెలంగాణ సిబ్బంది డ్యాం వద్దకు వెళ్లగా.. అక్కడి ఆంధ్రప్రదేశ్ సిబ్బంది వారిని అడ్డుకున్నారు. 'తెలంగాణ వారికి మీకు ఇక్కడేం పని?' అంటూ వారిని అక్కడి నుంచి పంపించేందుకు ప్రయత్నించారు. దీంతో మరోసారి రెండు రాష్ట్రాల మధ్య రచ్చకు అజ్యం పోసింది..మరోసారి ఇరు రాష్ట్రాల మధ్య జల వివాదం మొదలైంది. ప్రతిరోజు తెలంగాణ డ్యాం సిబ్బంది రైట్ కెనాల్ వాటర్ రీడింగ్ ను నోట్ చేసుకుంటారు. యధావిధిగా శనివారం(నవంబర్ 9) రైట్ కెనాల్ వాటర్ రీడింగ్ కోసం వెళ్లిన తెలంగాణ సిబ్బందిని ఆంధ్ర సిబ్బంది ఆదుకోవడంతో మరోసారి ఈ వివాదం కలకలం రేపింది. నాగార్జునసాగర్ డ్యాంపై నీటి మంటలు ఇంకా చల్లారడం లేదు. కొంత కాలంగా తరచు వివాదాలకు కేరాఫ్ గా నాగార్జునసాగర్ డ్యాం మారుతోంది. గత ఏడాది నవంబర్ 28న సాగర్ డ్యాం పై ఎరువు రాష్ట్రాలకు చెందిన పోలీస్ బలగాలు మొహరించడంతో ఉద్రిక్తత నెలకొంది. ఈ నేపథ్యంలో కేంద్ర జల సంఘం శ్రీశైలం, నాగార్జున సాగర్ జలాశయాల వద్ద భారీగా బలగాలను మొహరించింది. నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్వహణ బాధ్యతను తెలంగాణ ప్రభుత్వానికి, శ్రీశైలం ప్రాజెక్టు నిర్వహణ ఏపీ ప్రభుత్వాన్ని కేంద్ర జల సంఘం అప్పగించింది. తాజాగా నాగార్జునసాగర్ లో ఈ వివాదం మరోసారి తలెత్తింది.

విస్తృత ఉద్యమాలతోనే ప్రజా సమస్యల పరిష్కారం

– సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)
CPI
CP

కాగజ్‌నగర్: విస్తృత ఉద్యమాల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ అన్నారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సీపీఐ(ఎం) జిల్లా 3వ మహాసభలు రెండో రోజు ఆదివారం ఉత్సాహభరితమైన వాతావరణంలో కొనసాగాయి. ముందుగా పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు గులాం దస్తగిరి ఆవిష్కరించారు. అనంతరం పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు పార్టీ నాయకులు అధ్యయనం చేస్తూ ఉండాలని సూచించారు. ప్రస్తుతం దేశంలో భారత రాజ్యాంగం, మనుధర్మ శాస్త్రం మధ్య పెద్ద చర్చ జరుగుతోందని, ఈ రెండింటి మధ్య ప్రజలు ఎటువైపు ఉండాలో తేల్చుకోలేని పరిస్థితికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిందని విమర్శించారు. మతం, కులం, ప్రాంతం, జాతి లాంటి అంశాలను ప్రస్తావిస్తూ ప్రజల మధ్య చిచ్చుపెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలకు వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించి పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. రాబోయే మూడేండ్లలో చేపట్టబోయే ఉద్యమ కార్యాచరణను ఈ మహాసభలో రూపొందించుకోవాలని సూచిం చారు. జిల్లా పరిస్థితులకు అనుగుణంగా కర్తవ్యాలు రూపొందించుకోవాలన్నారు. ఈ మహాసభలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, రాష్ట్ర నాయకులు కోట సతీష్‌కుమార్, ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకులు సూర్యదేవర సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి కూశన రాజన్న, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట శ్రీనివాస్, దుర్గం దినకర్, జిల్లా కమిటీ సభ్యులు ముంజం శ్రీనివాస్, ముంజం ఆనంద్‌కుమార్, దుర్గం అనిత, చాపెలె సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భారీగా డ్రంకెన్ డ్రైవ్ కేసులు

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో డ్రంకెన్ డ్రైవ్ కేసులు పెరుగుతున్నాయి. పలుసార్లు డ్రంకెన్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన వారి తీరు మారడం లేదని అడిషనల్ సీపీ (ట్రాఫిక్) విశ్వ ప్రసాద్ తెలిపారు. కొందరు వాహనదారులు నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణం అవుతున్నారని చెప్పారు.వీకెండ్ రోజుల్లో డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తున్నామని తెలిపారు. గత రాత్రి స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ ఏర్పాటు చేశామని అన్నారు. జూబ్లీహిల్స్ బంజారాహిల్స్ లోని పబ్బులు, రెస్టారెంట్లు, బార్లలో ఎస్టాబ్లిష్మెంట్ పార్కింగ్ లేకుండా వాలెట్ పార్కింగ్ పేరుతో రోడ్లమీద కస్టమర్ల వాహనాలు పార్కింగ్ చేస్తున్నారని తెలిపారు.రాంగ్ పార్కింగ్ మీద డ్రైవ్ చేశామని, సుమారుగా 50 నుంచి 100 వాహనాలకు లాక్ వేశామని చెప్పారు. ప్రైవేట్ ట్రావెల్ బస్సులకు 10 తర్వాతే సిటీలోకి అనుమతి ఉంటుందని అన్నారు. ప్రయాణికులు ఎక్కించుకునేందుకు సిటీలో కొన్ని హాల్టింగ్ పాయింట్స్ పెట్టుకున్నారని, కొన్నిచోట్ల వరుసగా వాహనాలు రావడంతో సిటీలో రాత్రుళ్లు ట్రాఫిక్ సమస్య తలెత్తుతోందని తెలిపారు.రానున్న రోజుల్లో బస్సు ట్రావెల్స్ ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు యాజమాన్యాలతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఉదయం వేళలో కూడా ట్రాఫిక్ స్పెషల్ డ్రైవ్ చేస్తున్నామని తెలిపారు. విత్‌ఔట్ హెల్మెట్, రాంగ్ డ్రైవింగ్ మీద ఫోకస్ పెట్టామని చెప్పారు. వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాల్సిందేనని అన్నారు.. నగరంలో రాత్రి వేళల్లో రోడ్డు ప్రమాదాలు ఎక్కువ అయ్యాయని చెప్పారు. కొందరు మద్యం ముత్తులో ప్రమాదాలు చేస్తున్నారని అన్నారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ లో 8 పాయింట్స్ వద్ద స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించామని తెలిపారు. డ్రంకెన్ డ్రైవ్ లతో పాటు రాంగ్ పార్కింగ్ పై ఫోకస్ పెట్టామని చెప్పారు. కస్టమర్లు కూడా హోటల్స్ కు వచ్చేముందు సరైన పార్కింగ్ ఉందో లేదో చూసుకోవాలని అన్నారు.

10వ తరగతి పరీక్ష తేదీల షెడ్యూల్ విడుదల..

హైదరాబాద్: పదవ తరగతి పరీక్ష ఫీజు తేదీలను తెలంగాణ ప్రాథమిక విద్యామండలి విడుదల చేసింది. ఈ నెల 18 వరకు ఫీజు చెల్లించేందుకు అవకాశం కల్పించారు. 18వ తేదీ వరకు ఎలాంటి అదనపు రుసుము లేకుండా ఫీజు చెల్లించేందుకు అవకాశం కల్పించారు. రూ. 50 ఆలస్య రుసుముతో డిసెంబర్ 2 వరకు, రూ. 200 ఆలస్య రుసుముతో డిసెంబర్ 12 వరకు అవకాశం కల్పించారు. అంతే కాకుండా రూ. 500 రుసుముతో డిసెంబర్ 21వ తేదీ వరకు అవకాశం కల్పించారు. 21వ తేదీనే చివరి తేదీగా ప్రకటించింది.

ఆ తరవాత ఫీజు కట్టేందుకు అవకాశం లేదని స్పష్టం చేశారు. ఫీజుల వివరాల విషయానికి వస్తే? రెగ్యులర్ విద్యార్థులకు అన్ని సబ్జెక్టులకు కలిపి రూ. 125 చెల్లించాల్సి ఉంటుంది. మూడు అంతకంటే ఎక్కువ సబ్జెక్టులకు రూ. 110 చెల్లించాలి. మూడు కంటే ఎక్కువ సబ్జెక్టులు ఉన్నా కూడా రూ. 125 చెల్లించాలి. అంతేకాకుండా ఒకేషనల్ విద్యార్థులు రూ. 125తో పాటు అదనంగా రూ. 60 చెల్లించాల్సి ఉంటుంది. 2025 మార్చి నెలలో పరీక్షలు నిర్వహించే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే ఇటీవలే తెలంగాణ ఇంటర్ పరీక్ష ఫీజు షెడ్యూల్ సైతం విడుదలైంది. నవంబర్ 6వ తేదీ నుండి పరీక్ష ఫీజు చెల్లించేందుకు అవకాశం కల్పించారు.అదనపు రుసుము లేకుండా నవంబర్ 26వ తేదీ వరకు పరీక్ష ఫీజు చెల్లించేందుకు అవకాశం ఉంది. ఆ తరవాత చెల్లించేవారు అదనపు రుసుము చెల్లించాల్సి ఉంటుంది. ఆ తరవాత చెల్లించే వారు ఫైన్ తో చెల్లించడానికి అవకాశం ఉంది. ఇక అదనపు రుసుము వివరాలు చూస్తే.. రూ. 100 నుండి అదనపు రుసుముతో కట్టేందుకు వీలు ఉండగా చివరి తేదీ డిసెంబర్ 27 వరకు అదనపు రుసుము రూ. 2000తో కట్టేందుకు అవకాశం ఉంది. ఆ తరవాత ఫీజు కట్టేందుకు అవకాశమే లేదు. కాబట్టి పదోతరగతి, ఇంటర్ విద్యార్థులు గడువు ముగియకముందే ఫీజు చెల్లించాలి.

ఆరునెలల్లో ఇండ్ల స్థలాలివ్వాలి

– సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ అమలు చేయాలి..డీజేహెచ్ఎస్

– ఫ్యూచర్ సిటీకి తరలిన జర్నలిస్టులు

DECCAN JOURNALISTS MUTUALLY AIDED COOPERATIVE HOUSING SOCIETY LTD.
Welcome to
UTURE CITY
(FOURTH CITY)

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యూచర్ సిటీకి జర్నలిస్టులు ఆదివారం తరలి వెళ్లారు. ఫ్యూచర్ సిటీలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని గతంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో డెక్కన్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ (డీజేహెచ్ఎస్) సభ్యులు సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఇండ్ల స్థలాలు, వృత్తిలో ఎదుర్కొంటున్న సమస్యలపై వారు చర్చించారు. అనంతరం జరిగిన సభలో డీజేహెచ్ఎస్ అధ్యక్షులు బొల్లోజు రవి మాట్లాడుతూ ఫ్యూచర్ సిటీలో జర్నలిస్టులకు ఆరు నెలల్లోగా ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.హైదరాబాద్‌కు నాలుగో సిటీగా అభివృద్ధి చెందనున్న నేపథ్యంలో భవిష్యత్‌లో ఈ ప్రాంతం జంట నగరాలను మించిపోనున్నదని పేర్కొన్నారు. ఇప్పటికే అమెజాన్ డేటా సెంటర్ రాగా, స్కిల్ యూనివర్సిటీ, వరల్డ్ ట్రేడ్ సెంటర్ రాబోతున్నాయన్నారు. నెట్ జీరో వల్ల కాలుష్య రహిత ప్రాంతంగా ఉంటుందని పేర్కొన్నారు. హైటెక్ సిటీ, గచ్చిబౌలి తదితర ప్రాంతాలకు ధీటుగా ఈ నగరాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం యోచిస్తుందని చెప్పారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఈ ప్రాంతంలో ఇస్తామన్న ముఖ్యమంత్రి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా మని స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీకి మెట్రో రైలు మార్గం కూడా రానున్నందున ప్రయోజనం ఉంటుందన్నారు.

ఇండ్ల స్థలా ల విషయంలో జర్నలిస్టులంతా ఐకమత్యం తో ఉండాలని కోరారు. ప్రభుత్వం సానుకూ లంగా ఉన్నందున దాన్ని సాధించుకునేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు మరిపాల శ్రీనివాస్, కోశాధికారి చిలుకూరి అయ్యప్ప, డైరెక్టర్లు దండ రామకృష్ణ దేగ కుమార్, నాగరాజు, సభ్యులు పాల్గొన్నారు.

కుల గణనలో వ్యక్తిగత వివరాల గోప్యత అవసరం

– ప్రశ్నావళి నుంచి అనవసరమైనవి తొలగించాలి : కూనంనేని సాంబశివరావు



హైదరాబాద్: ఇంటింటి సర్వేలో భాగంగా సేకరిస్తున్న సమాచారంతో వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగే అవకాశం ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలని ఒక ప్రకటనలో కోరారు. కులగణన సర్వే మంచిదే అయినప్పటికీ కేవలం అందుకు సంబంధించిన అంశాలకే పరిమితం కావాలని సూచించారు. ఇటీవల సైబర్ నేరాలు హెచ్చుమీరి కోట్ల రూపాయలను సైబర్ నేరస్థులు గల్లంతు చేస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో కులగణన సందర్భంగా సేకరిస్తున్న సెల్ నెంబర్లు, బ్యాంక్ ఖాతాలు, ఆధార్ కార్డు తదితర వివరాలు సైబర్ నేరగాళ్ళ చేతికి చిక్కితే ఇబ్బంది అవుతున్నదని హెచ్చరించారు. అవసరం లేని వివరాలను ఈ సర్వేలో సేకరిస్తున్నారని తెలిపారు. వ్యక్తిగత గోప్యత పాటించాలని కోరారు.

వాటిని బహిర్గత పర్చాల్సిన అవసరం లేదంటూ కోర్టులు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. కులగణనలో సేకరిస్తున్న ప్రశ్నలకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. ఈ అంశాలపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.

యాదాద్రికి పూర్వ నిబంధనలు

నల్గొండ: అంతర్జాతీయ స్థాయి ఆధ్యాత్మిక క్షేత్రంగా? అద్భుతమైన ఆలయంగా రూపుదిద్దుకున్న మహిమాన్విత స్వయంభు యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహఆస్వామి దేవస్థానానికి తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో టెంపుల్ బోర్డును ఏర్పాటు చేయాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. ఇక నుంచి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని యాదాద్రి బదులుగా అన్ని రికార్డుల్లో యాదగిరిగుట్టగా వ్యవహారికంలోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది.. తెలంగాణ తిరుపతిగా పేరుందిన యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి టీటీడీ తరహాలో ప్రత్యేక ఆలయ మండలిని ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్ చెప్పారు. టెంపుల్ బోర్డు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులు ఆదేశించారు. టీటీడీ స్థాయిలో బోర్డుకు ప్రాధాన్యత ఉండేలా పూర్తి అధ్యయనంతో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డును ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ అధికారులకు సూచించారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి చేయాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్ లో ఉన్న భూసేకరణను పూర్తి చేయాలని రేవంత్ అధికారులకు సూచించారు. ఆలయ అభివృద్ధికి కావాల్సిన ప్రపోజల్సు వారం రోజుల్లో పంపించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇక నుంచి యాదాద్రి బదులుగా అన్ని రికార్డుల్లో యాదగిరిగుట్టగా వ్యవహారికంలోకి తీసుకురావాలని అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. యాదగిరిగుట్ట పై భక్తులను నిదుర చేసేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులను కోరారు. అంతేకాదు యాదగిరి గుట్ట పాలనా వ్యవహారాలను చూసుకునేందుకు ప్రత్యేక పాలకమండలి ఏర్పాటు చేయాలని సీఎం నిర్ణయించారు. టిటిడి తరహాలో యాదగిరిగుట్ట దేవస్థానానికి పాలకమండలి ఏర్పాటు చేయడంతో పాటు యాదాద్రిని ఇక నుంచి యాదగిరిగుట్టగా అన్ని రికార్డుల్లో నమోదు చేయాలని సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి సూచించినట్టు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇక, ఆలయం అభివృద్ధితో పాటు భక్తుల సౌకర్యార్థం పలు నిర్ణయాలు తీసుకున్నారు సీఎం. పాత ఆచార, సంప్రదాయాలను మళ్లీ అమలు చేయాలని సూచించారు. ఇప్పటికే యాదాద్రిని యాదగిరిగుట్టగా పిలవాలన్న రేవంత్ సర్కార్? ఆలయంలో మరిన్ని మార్పుల చేర్పులు చేసేందుకు రెడీగా ఉన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే భక్తులకు డ్రెస్ కోడ్‌ను తప్పనిసరి చేసింది. ఆలయ ఈవోతో పాటు సిబ్బంది కూడా డ్రెస్ కోడ్‌ను పాటిస్తున్నారు. స్వామి సన్నిధిలో భక్తులు బస చేసే విధంగా డార్మెంటరీ హాల్‌ను ఏర్పాటు చేశారు. అలాగే కొబ్బరి కాయలు కొట్టడం, కొండపైకి ఆటోలు వెళ్లడం వంటి పలు నిర్ణయాలు తీసుకొని అమలు చేస్తున్నారు. అంతేకాదు స్వామివారి క్షేత్రాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు? ఇటీవలే ప్లాస్టిక్ వాడకాన్ని కూడా నిషేధించారు. అలాగే ఏళ్లుగా వస్తున్న గిరిప్రదక్షిణ సంప్రదాయాన్ని మళ్లీ అందుబాటులోకి తెచ్చారు. ఇక తాజాగా ఆలయ సన్నిధిలోని విష్ణు పుష్కరిణిలో సంకల్ప స్నానానికి అనుమతించారు. మొత్తానికి ప్రభుత్వాలు మారడంతో? యాదగిరిగుట్టపై ఆచారాలు, సాంప్రదాయాలు, భక్తుల సౌకర్యాల కల్పనలోనూ మార్పులొస్తున్నాయి. ఇక కొండపై పాత ఆచార సాంప్రదాయాలను పునరుద్ధరించడం పట్ల భక్తులు సంతోషంగా వ్యక్తం చేస్తున్నారు.

రోడ్లపైనే వడ్లు... ప్రాణాలు తీస్తున్న కుప్పలు

మెదక్:వాహనాలు తిరిగే రోడ్లపై వడ్లు ఆరబోయడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. మూడు రోజుల క్రితం మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం పోతారం వద్ద ట్రాక్టర్ బైక్‌ను ఢీకొన్న ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందడానికి రోడ్డు పై వడ్ల కుప్పలే కారణమయ్యాయి. ఈ ఒక్క సంఘటనే కాదు ప్రతి ఏటా వానకాలం, యాసంగి పంట కోత సీజన్ లో ఇదే సమస్య ఎదురవుతోంది. గడిచిన మూడేళ్లలో ఉమ్మడి మెదక్ జిల్లాలో వివిధ ప్రాంతాల్లో రోడ్లపై వడ్ల కుప్పల కారణంగా ప్రమాదాలు జరిగి పది మందికి పైగా చనిపోయారు. పెద్ద సంఖ్యలో గాయపడ్డారు.. ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రధాన రహదారులతో పాటు పలు ఇతర రహదారుల పై కూడా పెద్ద ఎత్తున్న వడ్లను అరబోస్తున్నారు రైతులు. దీంతో చాలా చోట్ల రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. మరో వైపు కొనుగోలు కేంద్రాల వద్ద స్థలం లేకపోవడం వల్ల రైతులు రోడ్లపై వడ్లు ఆరబోస్తున్నమని అంటున్నారు. రోడ్లపై పెద్ద ఎత్తున్న వడ్ల కుప్పలు ఉండడం వల్ల వీటిని గమనించక వేగంగా వెళ్తున్న వాహనాలు ప్రమాదాలకు గురి అవుతున్నాయి. వడ్లను అరబెట్టడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు. ఉమ్మడి జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లోని రహదారులతో పాటు, నేషనల్ హైవేలపై సైతం రైతులు వడ్లు ఆరబోస్తున్నారు. నర్సాపూర్ ఉంచి తూప్రాన్ వెళ్లే దారిలో.. మెదక్ పాపన్నపేట, పెద్దశంకరంపేట రూట్‌లో, కొల్చారం వెల్దుర్తి, రంగంపేట– జోగిపేట, చేగుంట బోనాల రూట్లతో పాటు 44 నెంబర్ నేషనల్ హైవే పై, మెదక్ ? హైదరాబాద్ నేషనల్ హైవేపై కిలోమీటర్ల పొడుగునా వడ్లు ఆరబోస్తున్నారు. రాత్రి పూట వడ్లను కుప్ప చేసి వర్షానికి తడవకుండా టాపర్లుకప్పి, గాలికి ఎగిరి పోకుండా బండరాళ్లు పెడుతున్నారు. రోడ్డు సగం వరకు ఆక్రమించి వడ్లు ఆరబోస్తుండగా రాత్రి వేళ కుప్పలు, బండరాళ్లు కనిపించక వాహనదారులు ఇబ్బందులు పడుతుండడంతో పాటు, ప్రమాదాలు జరుగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లపై సగం వరకు వడ్ల కుప్పలు ఉండడంతో ఒకే వైపు నుంచి వాహనాల రాకపోకలు సాగించాల్సి వస్తోంది. ఇది ప్రమాదాలకు దారి తీస్తోంది. గత వారం, పది రోజులుగా వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. దీంతో పెద్ద మొత్తంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తోంది. కానీ ధాన్యం కాంటా పెట్టడం లేదు. ఈ కారణంగా పెద్ద మొత్తంలో ధాన్యం పేరుకుపోతోంది. కేంద్రాల వద్ద స్థలం సరిపోక చాలా మంది రైతులు వడ్లను రోడ్లపై ఆరబోస్తున్నారు. కాగా వడ్లు కొనుగోలు స్పీడ్ గా జరగడం లేదని, మరో వైపు వడ్లు అరబోయడానికి తమకు స్థలం లేదని, అందుకే ఇలా తప్పనిసరి పరిస్థితుల్లో ఇలా రోడ్ల పై వడ్లను అరబోసుకుంటున్నామని అంటున్నారు రైతులు. ఇలా రోడ్డు పై వడ్లు పోసి వాటి వల్ల రోడ్డు ప్రమాదాలు జరగకుండా కూలీలను సైతం ఏర్పాటు చేస్తున్నాం అని, వారికి రోజుకు వెయ్యి రూపాయలు ఇస్తున్నామని అంటున్నారు. ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు చేస్తే మాకు ఇబ్బందులు ఉండవు అని అంటున్నారు రైతులు.

భద్రకాళి చెరువుకు గండి

వరంగల్: వరంగల్ భద్రకాళి చెరువుకు అధికారులు గండి కొట్టారు. కాకతీయుల కాలం నాటి రాతి కట్టడం మత్తడి బండ్‌కు గండి పెట్టారు. చెరువులో పూడికతీత పనులు మొదలుపెట్టారు. మట్టి పూడికతీత, గుర్రపు డెక్కను తొలగించనున్నారు. 382 ఎకరాల విస్తీర్ణంలో భద్రకాళి చెరువు నుంచి.. 15 రోజులపాటు నీటిని దిగువ విడుదల చేయనున్నారు. రోజుకు 500 క్యూసెక్కుల నీరు విడుదల చేయాలని అధికారులు నిర్ణయించారు. దిగువన కాలనీలు ముంపునకు గురికాకుండా చర్యలు చేపట్టారు. ఇది స్వాగతించే విషయమే అయినా.. ఎన్నో ప్రశ్నలు, సందేహాలు ఉన్నాయి.

1.చెరువులో నిల్వ ఉన్న నీటిని ఖాళీ చేస్తే చుట్టుపక్కల ప్రాంతాల్లో భూగర్భ జలాల సంగతేమిటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వేసవిలో ఇళ్లలోని బోర్లు, బావుల్లో భూగర్భ జలాలు అడుగంటే ప్రమాదం పొంచి ఉందని ఇంజినీర్లు, నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

2.భద్రకాళి చెరువు ఖాళీ చేస్తే మళ్లీ నింపడానికి ఉన్న ఒక్క మార్గం కాకతీయ కాలువ. అయిదేళ్ల కిందట వరంగల్ ఆటోనగర్ కాకతీయ కెనాల్ ఆఫ్‌టేక్ సంపును నీటిపారుదల శాఖ ఇంజినీర్లు తొలగించారు. కొత్తగా సంపు కడితేనే చెరువులోకి మళ్లీ నీటిని తీసుకొచ్చే వీలు ఉంటుంది.

3.భద్రకాళి చెరువు ప్రక్షాళన, శుద్ధీకరణ సంగతి ఎలా ఉన్నా.. కాలనీల్లో భూగర్భ జలాల సంగతి కూడా ఆలోచించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

4.వరంగల్– హనుమకొండ– కాజీపేట త్రి నగరాల మధ్య భద్రకాళి చెరువు ఉంది. 15 ఏళ్లుగా వర్షాకాలంలో వరద నీరు పోటెత్తడంతో చెరువు నిండుతోంది. ఈ ఏడాది కూడా భారీగా వరదలొచ్చాయి. ప్రస్తుతం భద్రకాళి చెరువులో 140– 150 మిలియన్ క్యూబిక్ ఫీట్ల నీరు ఉంది.

5.భద్రకాళి చెరువు నీటి నిల్వతో చుట్టుపక్కల సుమారు 100 కాలనీల్లో భూగర్భ జలాలకు ఎలాంటి ఇబ్బంది లేదు. సుమారు 5 కిలో మీటర్ల పరిధి వరకు కాలనీల్లోని బోర్లు, బావుల్లో నీళ్లు ఉంటాయి. ప్రస్తుతం చెరువులోని నీటిని ఖాళీ చేస్తే వేసవిలో భూగర్భ జలాలు అడుగంటే ప్రమాదం ఉంది.

5.దాదాపు పదిహేను ఏళ్ల కిందటి వరకు వేసవిలో వరంగల్ నగరప్రజల తాగునీటి అవసరాల కోసం ఆటోనగర్ కెనాల్ ఆఫ్‌టేక్ పాయింట్ నుంచి కాకతీయ కాలువ నీళ్లను భద్రకాళి చెరువులోకి పంపింగ్ చేసేవారు.

6.భద్రకాళి చెరువు నీటిని కాపువాడ మత్తడి నుంచి అలంకార్ పెద్దమోరీ, కాకతీయ కాలనీ, పెద్దమ్మగడ్డ మీదుగా నాగారం చెరువులోకి వెళ్లేలా ఏర్పాట్లు చేశారు. 15 నుంచి 20 రోజుల్లో చెరువు ఖాళీ చేస్తామని అధికారులు చెబుతున్నారు.

7.భద్రకాళి చెరువు నీటిని సాఫీగా విడుదల చేసేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ పి.ప్రావిణ్య వివరించారు. నాగారం చెరువు నిండిన తరువాత ఇప్పటి మాదిరే మత్తడి నుంచి కింది ప్రాంతానికి వాగు ద్వారా వెళ్లేలా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు.

8.భద్రకాళి చెరువు ఖాళీ చేయడం వల్ల సమీప ప్రాంతాల్లో భూగర్భ నీటిమట్టం తగ్గే అవకాశాలున్నాయని విశ్రాంత ఇంజనీర్లు చెబుతున్నారు. అయితే.. ఈ ఒక్క సీజన్‌లో ఇబ్బందులుంటాయని.. పనులు పూర్తయితే.. మరో 50 ఏళ్ల వరకు ఇబ్బందులు ఉండవని అంటున్నారు.

అనుమతులులేకుండా వాహనాలకు పోలీసు సైరన్ పెట్టవద్దు

సిద్దిపేట: ప్రభుత్వ అనుమతి లేకుండా జిల్లాలో కొంతమంది ప్రజా ప్రతినిధులు సొంత వాహనాలకు పోలీస్ సైరన్ ఏర్పాటు చేసుకున్నారు. సిద్దిపేట, గజ్వేల్ ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఆరు వాహనాలకు సైరన్స్ తీసివేసారు. ప్రభుత్వ అనుమతి లేనిది సొంత వాహనాలకు పోలీస్ సైరన్ బిగించవద్దు. ఈ సందర్భంగా సిద్దిపేట, గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు ప్రవీణ్ కుమార్ మురళి మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సిద్దిపేట గజ్వేల్ పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. జిల్లాలో కొంతమంది రాజకీయ నాయకులు ప్రజా ప్రతినిధులు ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా వారి యొక్క సొంత వాహనాలకు పోలీస్ సైరన్ ఏర్పాటు చేసుకుని వాహనాలు నడుపుతున్నారని సమాచారం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది ఆరు వాహనాలను గుర్తించి సైర 0న్ తీసివేసారు. ఇంకా కొన్ని వాహనాలకు ఉన్నట్లు సమాచారం ఉంది సంబంధిత వాహన యజమానులు పోలీస్ సైరన్ తీసివేయాలని సూచించారు. లేనియెడల స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వాహన యజమానులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో ట్రాఫిక్ ఎస్ఐ గోపాల్ రెడ్డి, ఏఎస్ఐ జగదీశ్వర్, హెడ్ కానిస్టేబుళ్లు రఘు, కుమార్,మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

– కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్: ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. స్వీప్, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం – 2025లో భాగంగా కరీంనగర్ జిల్లావ్యాప్తంగా శనివారం, ఆదివారం ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలోని పలు పోలింగ్ స్టేషన్లను కలెక్టర్ సందర్శించారు. జిల్లా కేంద్రంలోని ముకరంపురలో వాణినికేతన్ పాఠశాలలో, కొత్తపల్లి లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో, రామడుగు మండలం వెదిర ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. 1 జనవరి 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు.

ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులు, మరణించిన వారి ఓట్లను తొలగించడంతోపాటు ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి నివాసాన్ని మార్చిన ఓటర్లు సైతం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

వన్ పర్సన్– వన్ ఓటు విధానం పాటించాలన్నారు.

డబుల్ ఓట్లను తొలగించాలని సిబ్బందికి సూచించారు.

అన్ని పోలింగ్ కేంద్రాల్లో బూత్ స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని.. అర్హులు ఓటరుగా నమోదు చేయించుకోవాలన్నారు.

నూతన ఓటరు గా నమోదుకు ఫామ్ –6, ఓటర్ ముసాయిదా లో అభ్యంతరాల కోసం ఫారం – 7, సవరణలకు ఫారం – 8 దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజలు. ఆన్ లైన్ లనీబివతీబ.వఞతి.ఐనీల.తిని వెబ్ సైట్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. వారి వెంట

అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, కొత్తపల్లి మున్సిపల్ కమిషనర్ వేణుమాధవ్, తహసీల్దార్ రాజేశ్, తదితరులు ఉన్నారు.

కేశవాపురం రిజర్వాయర్ టెండర్లు రద్దు

హైదరాబాద్: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో.. హైదరాబాద్‌కు తాగునీటిని సరఫరా చేసేందుకు గానూ గోదావరి ఫేజ్–2 పథకం కింద తలపెట్టిన కేశవపురం రిజర్వాయర్ కాంట్రాక్టును రేవంత్ రెడ్డి సర్కార్ రద్దు చేసింది. గోదావరి జలాలను కొండపోచమ్మసాగర్ నుంచి కేశవాపురం రిజర్వాయర్‌కు తీసుకొచ్చి.. అక్కడి నుంచి హైదరాబాద్‌కు తాగునీటి అవసరాల కోసం బీఆర్ఎస్ సర్కార్ చేపట్టిన ఈ ప్రాజెక్టును ప్రభుత్వం విరమించుకుంది. ఈ ప్రాజెక్టు కోసం మేఘా ఇంజినీరింగ్ కంపెనీకి ఇచ్చిన కాంట్రాక్టును రద్దు చేస్తూ ప్రభుత్వం నవంబర్ 05 తేదీన ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఈ కాంట్రాక్టును రద్దు చేయడంతో పాటు మూసీ పునరుజ్జీవంలో భాగంగా ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌కు గోదావరి జలాలను మళ్లించే ప్రాజెక్టుకు టెండర్ పిలిచేందుకు హైదరాబాద్ జలమండలికి అనుమతిని కూడా ఇచ్చింది. వాస్తవానికి కొండపోచమ్మ సాగర్ నుంచి కేశవపురం రిజర్వాయర్‌కు అక్కడి నుంచి హైదరాబాద్‌కు తాగు నీటిని తీసుకురావావని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే.. సుమారు 2050 వరకు హైదరాబాద్ నీటి అవసరాలను తీర్చగలదని గత ప్రభుత్వం అంచనావేసింది. అయితే.. రేవంత్ రెడ్డి సర్కార్.. మాత్రం ఈ కాంట్రాక్టును రద్దు చేసింది. ఈ కేశవపురం ప్రాజెక్టు వల్ల ప్రభుత్వంపై అధిక భారం పడనుందని భావించగా.. దీనికంటే తక్కువ ఖర్చుతో కూడిన ప్రత్యామ్నాయాన్ని అనుసరించాలని నిర్ణయించుకుందిఈ కాంట్రాక్టును రద్దు చేయడం వల్ల హైదరాబాద్‌లోని నీటి అవసరాల కోసం గోదావరి ఫేజ్–2 పథకాన్ని మల్లన్నసాగర్ నుంచి ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ రిజర్వాయర్‌ల వరకు పొడిగించడానికి ఖర్చు చేసే నిధుల్లో సుమారు రూ. 2,000 కోట్లు ఆదా అవుతాయని రేవంత్ రెడ్డి సర్కార్ అంచనా వేస్తోంది. సవరించిన ప్రణాళిక ప్రకారం.. మల్లన్నసాగర్ నుంచి 15 టీఎంసీల నీటిని పంపింగ్ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అందులో హైదరాబాద్ కు 10 టీఎంసీలు వాడుకోనుండగా.. జంట జలాశయాలకు 5 టీఎంసీలు మళ్లించాలని నిర్ణయించినట్టు సమాచారం. అయితే.. ఈ ప్రాజెక్టుకు కేబినెట్ కూడా ఆమోదం తెలపగా.. త్వరలోనే టెండర్లు పిలవాలని హైదరాబాద్ వాటర్ బోర్డు అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అయితే.. కొత్త ప్రాజెక్టు డిజైన్ వల్ల.. పంపింగ్ అవసరం తగ్గటమే కాకుండా.. మెయిన్‌టెనెన్స్, విద్యుత్ ఖర్చులు కూడా గణనీయంగా తగ్గనున్నాయి. నీటిని ఆరుసార్లు ఎత్తివేయాల్సిన అవసరం కాకుండా.. కొత్త అలైన్‌మెంట్ దీనిని కేవలం రెండు పంప్ పాయింట్‌లకు తగ్గించి, ఉస్మాన్ సాగర్‌కు చేరుకోవడానికి దాదాపు 162 కిలోమీటర్ల మేర విస్తరించింది. సవరించిన ప్రాజెక్ట్ డిజైన్ నీటి సరఫరా ఖర్చు కిలోలీటర్‌కు దాదాపు రూ.4కు తగ్గుతుందని అధికారులు అంచనా వేశారు. ఇది హైదరాబాద్‌లో పెరుగుతున్న నీటి అవసరాలను తీర్చేందుకు ప్రస్తుతం ఖర్చు చేస్తున్న రూ. 48 నుంచి భారీగా తగ్గించినట్టవుతుందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం భావిస్తోంది.

ఆర్టీసీ బస్సుల్లో రెట్టింపైన మహిళా ప్రయాణికులు

హైదరాబాద్: తెలంగాణ ఆడబిడ్డల ఆకాంక్షలను నెరవేర్చాలనే మంచి ఉద్దేశంతోనే 'మహాలక్ష్మి' పథకాన్ని ప్రకటించామని సీఎం రేవంత్ వెల్లడించారు. ప్రస్తుతం ఆడపిల్లలు, మహిళలు ఫ్రీ బస్సు సౌకర్యాన్ని చక్కగా వినియోగించుకుంటున్నారని అన్నారు. బస్సుల్లో ప్రయాణిస్తున్న ఆడి పిల్లలపై ఓ నెటిజన్ ట్వీట్ చేశారు. 'నమస్కారం రేవంత్ రెడ్డి సార్.. ఈ పిల్లలు మహాలక్ష్మి పథకాన్ని ఉపయోగించుకుని గ్రౌండ్‌కు వెళ్లి చక్కగా గేమ్స్ నేర్చుకుంటున్నారు. మహాలక్ష్మి పథకం ఆడపిల్లలు చాలా ధైర్యంగా ముందుకు వెళ్లటానికి ఉపయోగపడుతుంది సార్. మీకు ధన్యవాదాలు సార్.' అని ట్వీట్ చేసారు. ఈ ట్వీట్‌కు సీఎం రేవంత్ రిప్లయ్ ఇచ్చారు. ఈ మహాలక్ష్ములను చూస్తుంటే తమ ప్రభుత్వ ఉద్దేశం నెరవేరుతోందని అర్థమవుతోందన్నారు. చాలా సంతోషంగా ఉందని. వీరు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు రేవంత్ ఇంట్రెస్టింగ్ ట్వీట్ చేశారు. 'ఆడబిడ్డల ఆకాంక్షలను నెరవేర్చాలన్న సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ "మహాలక్ష్మి" పథకాన్ని ప్రకటించింది. ఈ మహాలక్ష్ములను చూస్తుంటే.. ఆ పథకం ఉద్దేశం నెరవేరుతోందన్న విషయం అర్థమవుతోంది. చాలా సంతోషం. ఆ పిల్లలు భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలని, వారి లక్ష్యాలను చేరాలని ఆకాంక్షిస్తున్నాను.' అని రేవంత్ ట్వీట్ చేశారు. కాగా, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని కాంగ్రెస్ ఎన్నికల ముందు హామీ ఇచ్చింది. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే ఫ్రీ బస్ పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ ఉచిత బస్సు పథకం కింద మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లు రాష్ట్రంలో ఎక్కిడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా బస్సుల్లో ప్రయాణించవచ్చు. సిటీ ఆర్డినరీ, పల్లెవెలుగు, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ బస్సులో ఏదైనా తెలంగాణ గుర్తింపు కార్డు కండక్టర్‌కు చూపించి జీరో టికెట్ ద్వారా ప్రయాణం చేసే సౌకర్యం కల్పించారు. రేవంతన్న మాకు మంచిగ చేసిండు. జై కొడుతున్న మహిళలుఈ పథకం అమల్లోకి వచ్చిన తర్వాత బస్సుల్లో రద్దీ విపరీతంగా పెరిగింది. గతంలో రోజుకు 30 లక్షల మంది మహిళలు బస్సుల్లో ప్రయాణిస్తే.. ఇప్పుడు ఆ సంఖ్య దాదాపు 60 లక్షలకు చేరుకుంది. చాలా మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణిస్తున్నా రు. ఆర్టీసీకి ఆదాయంతో పాటుగా మహిళలకు టికెట్ డబ్బులు మిగులుతున్నాయి

పీకల్లోతు కష్టాల్లో పత్తిరైతులు

వరంగల్: ఎన్నో కష్టాలకోర్చి పత్తి పంట పండిస్తే మార్కెట్‌కు వచ్చిన అన్నదా త వ్యాపారుల చేతిలో వంచనకు గురవుతున్నా డు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసి ఐ) అధికారులు వ్యాపారులతో మిలాఖత్ కావడంతో పత్తి రైతులకు కష్టాలు తప్పడం లేదు. వ రంగల్ జిల్లాలో పత్తి తీయడం జోరందుకున్న ది. సెప్టెంబర్ నుంచే ప్రారంభం కావడంతో ఇ ప్పటికే ఒక దఫా పత్తి పూర్తి కాగా, రెండోసారి కూడా పత్తి ఏరుతున్నారు. అయితే పత్తి రైతు సీ జన్ ఆరంభం నుంచి మోసపోతూనే ఉన్నాడు. రైతులకు తేమ, లూజు పేరుతో సిసిఐ, వ్యాపారులు రైతులకు పంగనామం పెడుతున్నారు. సి సిఐ కేంద్రాల్లో కొనకపోవడంతో దళారులు ఆడిందే ఆట.. పాడిందే పాట అన్నట్లు తయారైంది. జిన్నింగ్ మిల్లుల యజమానులు, దళారులు కుమ్మక్కై దందా చేస్తున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయిఅంతర్జాతీయ మార్కెట్‌లో బే ళ్లు,గింజలకు ధర తగ్గిపోయిందంటూసాకులు చెబుతూ ధర తగ్గిస్తున్నారు. ప్రభుత్వం పత్తికి మద్దతు క్వింటాకు రూ. 7,521ప్రకటించింది. పత్తి రైతుకు మద్దతు ధర కల్పించడంలో మార్కెటింగ్ శాఖ అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. వ్యాపారులు సిండికేటుగా మారి రైతులను ని లువునా దోచుకుంటున్నారు. రైతుల నుంచి మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేయాల్సిన సిసిఐ అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారనే అరోపణలు వినవస్తున్నాయి. లాభం దేవుడెరుగు.. పత్తి రైతలకు పెట్టుబడి కూడా రావడం లేదు. ఇటీవల భారీ వర్షా లు కురవడంతో వరంగల్ జిల్లా వ్యాప్తంగా పత్తి పంట పూర్తిగా దెబ్బతిన్నాయి. వరంగల్ జిల్లాలో 1,18,700 ఎకరాల్లో రైతులు పత్తిని సాగు చేశారు. వర్షాలకు పత్తి జాలుపట్టి పూత, కాత రాలిపోయింది. తెగుళ్లబారిన పడడంతో సుమారు 50 శాతం పంట దిగుబడి తగ్గిందని రైతులు వాపోతున్నారు. ప్రారంభంలో వర్షాలు కురవకపోవడంతో మొక్కదశలో ఎండిపోయింది. తర్వాత కాస్త వర్షాలు కురవడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నా రు. ఇప్పుడు భారీ వర్షాలు కురవడంతో పూత, కాత దశలో ఉన్న పత్తిని కాపాడుకునేందుకు రైతులు అనేక ఇబ్బందులు పడ్డారు. దీనికి తోడుగా పంటలో కలుపును ఏరివేసేందుకు మందుల పిచికారీతో పాటు కూలీల ఖర్చులు అధికంగా పెరిగాయి. పెట్టిన పెట్టుబడి కూడా చేతికి రాని పరిస్థితి ఉందని రైతులు దిగాలు చెందుతున్నారు. మూడు కాతలు వరకు పంట దిగుబడి రావాల్సి ఉండగా కేవలం ఒకే కాతకు పంట పరిమితమైంది. ఎకరాకు సుమారు 15 క్వింటాళ్ల వరకు పత్తి దిగుబడి రావాల్సి ఉండగా కనీసం 5 క్వింటాళ్లు కూడా దిగుబడి వచ్చేలా లేదని రైతులు వాపోతున్నారు.

విద్యార్థులతో కూలీ పనులు..

దంతాలపల్లి: మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రధాన రహదారి వరంగల్ ఖమ్మం నేషనల్ హైవే కి అనుకొని ఉన్న గేటు ముందు సోమవారం తరగతి గదులలో పాఠాలు బోధించే సమయంలో విద్యార్థులచే పారపనులు చేపిస్తూ, విద్యార్థులకు విద్యను నేర్పించి ప్రయోజకులను చేస్తారని కాయ కష్టం చేసి ప్రభుత్వ పాఠశాలకు పిల్లలను పంపిస్తే, విద్య నేర్పే గురువులే విద్యార్థులకు పాఠాలు చెప్పడం మరిచి, పారా గుణపం ఇచ్చి మట్టి పనులు చేయిస్తున్నారు. విద్యార్థులు మట్టి పనులు చేస్తున్న దృశ్యాన్ని చూసి ఇదేమిటని విద్యార్థి తల్లిదండ్రులు, మండల ప్రజలు వాపోతున్నారు.

ఈ విషయంపై అధికారులు స్పందించి, పాఠశాల ఉపాధ్యాయులపై తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి తల్లిదండ్రులు, మండల ప్రజలు కోరుతున్నారు.

గంభీర్‌ను మీడియా ముందుకు పంపించకండి: సంజయ్ మంజ్రేకర్

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై మాజీ క్రికెటర్, ప్రముఖ కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ విమర్శలు గుప్పించాడు. ప్రెస్‌మీట్‌లో ఎలా వ్యవహరించాలో గంభీర్‌కు తెలియడం లేదని, అతని వద్ద సరైన సమాధానాలు లేవన్నాడు.

అతన్ని మీడియా ముందుకు తీసుకురావద్దని బీసీసీఐకి సూచించాడు. సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో జరిగిన మూడు టెస్ట్‌ల సిరీస్‌లో క్లీన్ స్వీప్ అయిన టీమిండియా.. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కోసం ఆస్ట్రేలియా పర్యటనకు బయల్దేరింది. ఇప్పటికే ఫస్ట్ బ్యాచ్ ఆటగాళ్లు విమానం ఎక్కగా.. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో పాటు రెండో బ్యాచ్ ఆటగాళ్లు నేడు(సోమవారం) బయల్దేరనున్నారు.

ఈ పర్యటనకు ముందు గౌతమ్ గంభీర్ సోమవారం మీడియాతో మాట్లాడాడు. న్యూజిలాండ్‌తో ఎదురైన ఘోర పరాజయంపై స్పందించాడు. ఈ సిరీస్‌లో తమ జట్టు దారుణంగా విఫలమైందని అంగీకరించాడు. డబ్ల్యూటీసీ ఫైనల్ గురించి ఆలోచించడం లేదని, ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ గెలవడంపైనే ఫోకస్ పెట్టామని చెప్పాడు. తొలి టెస్ట్‌కు రోహిత్ శర్మ అందుబాటులో ఉండట్లేదనే విషయాన్ని సూచనప్రాయంగా వెల్లడించాడు. అతని గైర్హాజరీలో జస్‌ప్రీత్ బుమ్రా జట్టును నడిపిస్తాడని చెప్పాడు. రోహిత్ శర్మ స్థానంలో కేఎల్ రాహుల్ బరిలోకి దిగుతాడని, అతను బహుముఖ ప్రజ్ఞాశాలి అంటూ కొనియాడాడు.

రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఫామ్‌పై తమకు ఎలాంటి ఆందోళన లేదన్నాడు. రికీ పాంటింగ్ తమ ఆస్ట్రేలియా క్రికెట్ సంగతి చూసుకోవాలని, భారత క్రికెట్‌తో సంబంధం లేదని ఆగ్రహం వ్యక్తం చేశాడు. మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు దూకుడుగా గంభీర్ సమాధానాలు ఇచ్చాడు.

అయితే ప్రెస్‌మీట్‌లో గంభీర్ వ్యవహరించిన తీరును సంజయ్ మంజ్రేకర్ తప్పుబట్టాడు. మీడియా ముందుకు గంభీర్‌ను పంపించవద్దని ఎక్స్ వేదికగా బీసీసీఐకి సూచించాడు.

'గౌతమ్ గంభీర్ ప్రెస్ మీట్ పూర్తిగా చూశాను. ఆయన్ని మీడియా ముందుకు తీసుకురాకపోవడమే మంచిది. హెడ్ కోచ్‌గా తెరవెనుక ఆయన పనిని చేసుకోనివ్వండి. మీడియా సమావేశంలో ఎదురైన ప్రశ్నలకు గంభీర్ వద్ద సరైన సమాధానాలు లేవు. తెలివిగా మాట్లాడుతున్నానని గంభీర్ అనుకొని ఉండొచ్చు. గంభీర్‌కు బదులు కెప్టెన్ రోహిత్ శర్మ, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌లు ప్రెస్‌మీట్లకు సరిపోతారు.'అని సంజయ్ మంజ్రేకర్ ట్వీట్ చేశాడు.

స్పిన్నర్ యార్కర్ వేస్తే ఎలా ఉంటుందో తెలుసా..?

క్రికెట్‌లో సాధారణంగా ఫాస్ట్ బౌలర్లు యార్కర్లు వేయడం మనం చూస్తుంటాం. అదే ఓ స్పిన్నర్ యార్కర్ వేస్తే ఎలా ఉంటుందో తెలియాలంటే ఈ వీడియో చూడండి.

వెస్టిండీస్, ఇంగ్లండ్ మధ్య తాజాగా జరిగిన టీ20 మ్యాచ్‌లో ఓ రైట్ ఆర్మ్ ఆఫ్ స్పిన్ బౌలర్ అద్భుతమైన యార్కర్‌ను సంధించాడు. స్పిన్నర్ నుంచి అనూహ్యంగా యార్కర్ లెంగ్త్ బాల్ రావడంతో బ్యాటర్ చేసేదేమీ లేక నిశ్చేష్టుడిగా మిగిలిపోయాడు.

పూర్తి వివరాల్లోకి వెళితే.. ఇంగ్లండ్‌తో జరిగిన రెండో టీ20లో వెస్టిండీస్ తొలుత బ్యాటింగ్ చేసింది. ఆ జట్టు బ్యాటర్ రోవ్‌మన్ పావెల్ 40 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 43 పరుగులు చేసి జోరు మీదున్నాడు. ఈ దశలో ఇంగ్లండ్ రైట్ ఆర్మ్ ఆఫ్ స్పిన్నర్ డాన్ మౌస్లీ కళ్లు చెదిరే యార్కర్‌తో రోవ్‌మన్ పావెల్‌ను క్లీన్ బౌల్డ్ చేశాడు. మౌస్లీ సంధించిన యార్కర్ లెంగ్త్ బంతికి రోవ్‌మన్ దగ్గర సమాధానం లేదు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్‌మీడియాలో వైరలవుతుంది.

కాగా, వెస్టిండీస్, ఇంగ్లండ్ మధ్య నిన్న (నవంబర్ 10) జరిగిన రెండో టీ20లో ఇంగ్లండ్ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన విండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 158 పరుగులు చేసింది. రోవ్‌మన్ పావెల్ (43) ఓ మోస్తరు స్కోర్ చేయగా.. రొమారియో షెపర్డ్ (22), నికోలస్ పూరన్ (14), రోస్టన్ ఛేజ్ (13), మాథ్యూ ఫోర్డ్ (13 నాటౌట్) రెండంకెల స్కోర్లు చేశారు. ఇంగ్లండ్ బౌలర్లలో మౌస్లీ, లివింగ్‌స్టోన్, సకీబ్ మహమూద్ తలో 2 వికెట్లు పడగొట్టగా.. జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్ చెరో వికెట్ దక్కించుకున్నారు. అనంతరం 159 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఇంగ్లండ్.. జోస్ బట్లర్ (45 బంతుల్లో 83బీ 8 ఫోర్లు, 6 సిక్సర్లు) వీరవిహారం చేయడంతో 14.5 ఓవర్లలోనే విజయతీరాలకు చేరింది. బట్లర్‌కు జతగా విల్ జాక్స్ (29 బంతుల్లో 38), లివింగ్‌స్టోన్ (11 బంతుల్లో 23 నాటౌట్) రాణించారు. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో ఫిల్ సాల్ట్ డకౌట్ కాగా.. జేకబ్ బేతెల్ 3 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఈ గెలుపుతో ఇంగ్లండ్ ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో 2-0 ఆధిక్యంలో వెళ్లింది.

న్యూజిలాండ్‌తో ఓటమిపై తొలిసారిగా మౌనం వీడిన గంభీర్..

న్యూజిలాండ్‌తో స్వదేశంలో జరిగిన టెస్టు సిరీస్‌లో 0-3తో ఘోర పరాజయం తర్వాత గౌతం గంభీర్ తొలిసారిగా మౌనం వీడాడు. స్వదేశంలో న్యూజిలాండ్‌పై 0-3 తేడాతో ఘోర పరాజయం తర్వాత తాను ఎదుర్కొన్న విమర్శలపై భారత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ మాట్లాడుతూ..

భారత కోచ్‌గా గౌరవనీయమైన పాత్రను పోషించడం చాలా కష్టమని, అది తనకు తెలుసునని అన్నాడు. న్యూజిలాండ్‌తో ఓటమి 2012 తర్వాత స్వదేశంలో భారత్‌కు ఇదే తొలి టెస్టు సిరీస్ ఓటమి కాగా.. ఈ శతాబ్దంలో స్వదేశంలో 0-3 తేడాతో ఓటమి పాలైంది.

ఇకపోతే, టీమిండియా ఆస్ట్రేలియా పర్యటనకు దాదాపు పది రోజుల ముందే బయల్దేరింది. ఈ సందర్భంగా అక్కడ నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో గౌతమ్ గంభీర్ కొన్ని విషయాలను తెలిపాడు. తమకు ఆసీస్ చేతిలో ఓటమి తప్పదని, సీనియర్ ఆటగాళ్లు రోహిత్, విరాట్ ఫామ్‌పై చేస్తున్న విమర్శలను కోచ్ గౌతమ్ గంభీర్ కొట్టిపడేశాడు. టీమిండియా కుర్రాళ్లకు ఎప్పుడూ మద్దతు ఉంటుందని స్పష్టం చేస్తూనే.. మరోవైపు ఫామ్‌లో లేని కేఎల్ రాహుల్ పైనా ఆయన స్పందించాడు. మొత్తానికి పెద్దమార్పులేమి లేకుండా ఆస్ట్రేలియా టెస్టు సిరీస్ కు తాము సిద్ధమని ఆయన తెలిపాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ నేపథ్యంలో ఆస్ట్రేలియాలోని పరిస్థితులు ఎదుర్కోవడం చాలా కఠినమని ఆయన అన్నాడు. అక్కడి పరిస్థితులు ఇక్కడితో పోలిస్తే చాలా విభిన్నమన్నారు. అలాగే, టీమిండియా ఇప్పటికే చాలాసార్లు ఆస్ట్రేలియాలో పర్యటించిన అనుభవం ఉందని.. అది తమకు తప్పకుండా ఉపయోగపడుతుందని వ్యాఖ్యానించారు. అలాగే ఆస్ట్రేలియా సిరీస్‌లో మొదటి బంతి నుంచే దూకుడు ప్రదర్శించేందుకు ప్రయత్నిస్తామని అన్నారు. మరోవైపు న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్ తర్వాత రోహిత్, తన మధ్య దూరం పెరిగిందనే వార్తలూ వచ్చాయని, కివీస్‌తో అద్భుతంగా పోరాడమని, కాకపోతే లక్ కలిసిరాలేదని అన్నారు. అలాగే రోహిత్ తో నా అనుబంధం చాలా గొప్పగా ఉందని వివరించాడు .

'మా విషయంలో జోక్యం చేసుకోకు..' పాంటింగ్‌పై విరుచుకుపడ్డ గంభీర్..!

ముంబైలో విలేకరుల సమావేశంలో భారత జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ఆస్ట్రేలియా దిగ్గజం రికీ పాంటింగ్‌పై విరుచుకుపడ్డాడు. గౌతమ్ గంభీర్ విలేకరుల సమావేశంలో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలకు మద్దతుగా నిలిచాడు.

రికీ పాంటింగ్ తన జాతీయ జట్టుపై దృష్టి పెట్టడం, వారి గురించి ఆలోచించడం మంచిదని రికీకి ఘాటైన సమాధానం ఇచ్చాడు. రికీ పాంటింగ్‌పై గౌతమ్ గంభీర్ ఆగ్రహం చెందడానికి కారణం ఎంటో తెలుసుకుందాం..

రికీ పాంటింగ్ ఇటీవల విరాట్ కోహ్లీ ఫామ్ గురించి ప్రశ్నలు లేవనెత్తాడు. %×జజ% సమీక్ష గురించి మాట్లాడుతూ.. ఇటీవలే నేను విరాట్ గణాంకాలను చూశానని.. అందులో అతడు గత ఐదేళ్లలో కేవలం రెండు, మూడు టెస్టు సెంచరీలు మాత్రమే సాధించాడు.. ఇది నాకు సరైనది కాదు.. అది సరైనది అయితే.. ఆందోళన కలిగించే విషయం అని పాంటింగ్ చెప్పాడు.

రికీ పాంటింగ్ వ్యాఖ్యలపై గౌతమ్ గంభీర్ మాట్లాడుతూ.. పాంటింగ్‌కు భారత క్రికెట్‌కు ఏమి సంబంధం.? అతడు ఆస్ట్రేలియా క్రికెట్ గురించి ఆలోచించాలి. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల గురించి నేను చింతించను అని స్ట్రాంగ్‌గా కౌంటరిచ్చాడు. కోహ్లీ, రోహిత్ శర్మలకు మద్దతు ఇస్తూ.. చాలా ముఖ్యమైన విషయం ఏమిటంటే ఇద్దరూ ఇంకా కష్టపడి పనిచేయడం.. వారు ఇంకా చాలా సాధించాలనుకుంటున్నారు. డ్రెస్సింగ్ రూమ్‌లో ఆకలి నాకు చాలా ముఖ్యం. వారు బలమైన ఆటగాళ్లు అని పేర్కొన్నాడు.

ఆస్ట్రేలియా పర్యటనకు భారత జట్టు..

రోహిత్ శర్మ (కెప్టెన్), జస్ప్రీత్ బుమ్రా (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, అభిమన్యు ఈశ్వరన్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, రిషబ్ పంత్, సర్ఫరాజ్ ఖాన్, ధృవ్ జురెల్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, మహ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్, ప్రసిద్ధ్ కృష్ణ, హర్షిత్ రాణా, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్.

న్యూజిలాండ్‌తో ఘోర ఓటమి.. కట్ చేస్తే.. ఆస్ట్రేలియాకు ముందే చేరుకున్న టీమిండియా స్టార్ క్రికెటర్..

నవంబర్ 22న పెర్త్ లో జరగనునన్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ కోసం మిగతా భారత ఆటగాళ్ల కంటే ముందే విరాట్ కోహ్లీ ఆస్ట్రేలియా చేరుకున్నాడు. ఈ స్టార్ ఇండియన్ బ్యాటర్ అందరీ కంటే ముందే పశ్చిమ ఆస్ట్రేలియా నగరానికి చేరుకున్నాడు.

క్రికెట్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ సిరీస్ ప్రారంభానికి రెండు వారాల ముందే కోహ్లి ఆదివారం పెర్త్‌లో అడుగుపెట్టగా, మిగిలిన భారత జట్టు సోమవారం ఆస్ట్రేలియాకు చేరనుంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్ కోసం టీమిండియా మంగళవారం నుంచి కసరత్తు ప్రారంభించనుంది.ముందుగా శనివారం ముంబై విమానాశ్రయంలో తన భార్య అనుష్క శర్మ, పిల్లలతో విరాట్ కోహ్లీ కనిపించాడు. అతను పెర్త్‌కు బయలుదేరిన వీడియో సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో వైరల్ గా మారింది. అయితే తన పిల్లలను కొందరు ఫోటోలు తీయడం పట్ల కోహ్లీ అసహనం వ్యక్తం చేశాడు.

కోహ్లీ జట్టు సభ్యులు, కోచింగ్ సిబ్బంది కంటే చాలా ముందుగానే డౌన్ అండర్‌కు చేరుకున్నప్పటికీ, ప్రారంభ టెస్ట్‌లో రోహిత్ శర్మ అందుబాటులో ఉంటాడో లేదో ఇంకా స్పష్టత రాలేదు. రోహిత్ తనకు రెండవ బిడ్డ పుట్టిన కారణంగా ఆప్టస్ స్టేడియంలో ప్రారంభ టెస్టుకు దూరమయ్యే అవకాశం ఉందని గతంలో వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రధాన కోచ్ గౌతం గంభీర్ దీనిపై ఎటువంటి స్పష్టత ఇవ్వలేదు. ఒకవేళ అతను తప్పుకుంటే, ఆస్ట్రేలియా సిరీస్‌కు వైస్ కెప్టెన్‌గా ఉన్నపేసర్ జస్ప్రీత్ బుమ్రా పెర్త్‌లో భారత జట్టుకు నాయకత్వం వహిస్తాడని గంభీర్ తెలిపారు. ఇదిలా ఉంటే న్యూజిలాండ్‌తో ఇటీవల ముగిసిన స్వదేశీ సిరీస్‌లో కోహ్లీ 93 పరుగులు మాత్రమే చేశాడు.

కావాలనే స్లోగా ఆడిన హార్దిక్.. ఇంత స్వార్థం దేనికి..

హార్దిక్‌కు ఎందుకంత స్వార్థం?

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఎలా బ్యాటింగ్ చేస్తాడో తెలిసిందే. క్రీజులోకి అడుగు పెట్టింది మొదలు ధనాధన్ షాట్లతో అలరిస్తాడు. తగ్గేదేలే అంటూ బౌండరీలు, సిక్సులతో చెలరేగుతాడు. ప్రత్యర్థి బౌలర్లపై పిడుగులా విరుచుకుపడతాడు. చూస్తుండగానే అపోజిషన్ టీమ్ నుంచి మ్యాచ్‌ను లాగేసుకుంటాడు. క్షణాల్లోనే రిజల్ట్‌ను తారుమారు చేస్తాడు. కానీ సౌతాఫ్రికాతో జరిగిన సెకండ్ టీ20 మాత్రం దీనికి పూర్తి భిన్నంగా సాగింది. ఈ మ్యాచ్‌లో ఆరో డౌన్‌లో బ్యాటింగ్‌కు దిగిన హార్దిక్.. 45 బంతుల్లో 39 పరుగులు చేశాడు.

అదేం బ్యాటింగ్?

రెండో టీ20లో 4 బౌండరీలు కొట్టిన హార్దిక్.. కేవలం ఒకే సిక్స్ బాదాడు. భారీ స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసే పాండ్యా.. నిన్నటి మ్యాచ్‌లో 86 స్ట్రైక్ రేట్‌తో పరుగులు చేశాడు. అసలు ఆడుతోంది హార్దికేనా అనే అనుమానం కలిగింది. మరో ఎండ్‌లో ఉన్న టెయిలెండర్ అర్ష్‌దీప్ సింగ్ సిక్స్ కొట్టినా హార్దిక్ మాత్రం డిఫెన్సివ్ అప్రోచ్‌తో ఆడటం విమర్శలకు దారితీసింది. అతడు కావాలనే స్లోగా బ్యాటింగ్ చేశాడనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. తొలి టీ20లో రెండు పరుగులు మాత్రమే చేశాడు పాండ్యా. దీంతో రెండో మ్యాచ్‌లో ఎలాగైనా రన్స్ చేయాలి, టీమ్‌లో తన ప్లేస్ కాపాడుకోవాలనే ఉద్దేశంతోనే అలా ఆడాడనే కామెంట్స్ వినిపిస్తున్నాయి.

ఐపీఎల్‌కు ప్రిపేర్ అవుతున్నాడా?

నిన్నటి మ్యాచ్‌లో ఆడిన చివరి 10 బంతుల్లో 7 డాట్స్ చేశాడు పాండ్యా. కేవలం ఆరు పరుగులు మాత్రమే చేశాడు. దీంతో అతడిపై విమర్శల వాన కురుస్తోంది. 'పాండ్యా నాటౌట్‌గా ఉన్నాడు. అతడు తన కోసమే ఆడాడు. స్వార్థం తప్ప ఏమీ కనిపించలేదు. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్‌కు ఆడేందుకు ప్రిపేర్ అవుతున్నట్లు అనిపిస్తోంది. సింగిల్స్ తీయలేదు, అర్ష్‌దీప్ సిక్స్ కొట్టినా అతడు మాత్రం షాట్లు బాదలేదు' అని పాకిస్థాన్ మాజీ క్రికెటర్ బాసిత్ అలీ విమర్శించాడు. హార్దిక్.. ఇంత స్వార్థం పనికిరాదు.. జట్టు కోసం ఆడమంటూ సోషల్ మీడియాలో మరికొందరు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

ప్రపంచ క్రికెట్‌లో ఆ ప్రత్యేకత రాహుల్‌కే సొంతం: గంభీర్

ప్రపంచ క్రికెట్‌లో
ఆ ప్రత్యేకత రాహుల్‌కే సొంతం

బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా పెర్త్ లో జరగబోయే తొలి టెస్ట్ మ్యాచ్ కు ముందు టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ పై భారత హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ నమ్మకముంచాడు. అతనొక అరుదైన రకమని ప్రశంసలు కురిపించాడు. తొలి టెస్టుకు కెప్టెన్ రోహిత్ శర్మ అందుబాటులో లేకపోతే రాహుల్ ను ఓపెనర్ గా పరిగణిస్తామని గంభీర్ చెప్పుకొచ్చాడు. ఆస్ట్రేలియాకు బయలుదేరే ముందు విలేకరుల సమావేశంలో గంభీర్ మాట్లాడుతూ.. రాహుల్ స్పెషల్ టాలెంట్ ను హైలెట్ చేశాడు. "కెఎల్ రాహుల్ టాప్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేయగలడు. అతను మూడో స్థానంలో.. అవసరమైతే ఆరో స్థానంలో బ్యాటింగ్ చేయగల సామర్థ్యముంది. ఇలాంటి క్రికెటర్లు ప్రపంచంలో చాలా అరుదుగా ఉంటారు. ప్రస్తుత ప్రపంచ క్రికెట్ చూసుకుంటే రాహుల్ లాంటి ప్రతిభ కలిగిన ప్లేయర్లు ఎంతమంది ఉంటారు చెప్పండి". అని గంభీర్ అన్నాడు.బోర్డర్-గవాస్కర్ ట్రోఫీకి ఎంపిక చేసిన 18 మంది స్క్వాడ్ లో రాహుల్ సంపాదించాడు. ఇటీవలే న్యూజిలాండ్ పై తొలి టెస్టులో విఫలమైన తర్వాత రాహుల్ కు చివరి రెండు టెస్టుల్లో తుది జట్టులో ఆడే అవకాశం రాలేదు. అయితే అనుభవం దృష్టిలో ఉంచుకొని రాహుల్ కు బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ప్రతి మ్యాచ్ లో ఛాన్స్ రావొచ్చు. సిరీస్ లో భాగంగా తొలి టెస్ట్ నవంబర్ 22న పెర్త్ లో జరుగుతుంది. రోహిత్ సేన టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ పోరుకు అర్హత సాధించాలంటే, ఆస్ట్రేలియా పర్యటన చావో రేవో లాంటిది.

42 ఏళ్ల అండర్సన్ ఆ జట్టులోకే వెళ్తాడు: మైకేల్ వాన్

ఐపీఎల్ మెగా వేలానికి ముహుర్తం ఖరారైంది. సౌదీ అరేబియాలోని జెడ్డా వేదికగా నవంబర్ 24, 25వ తేదీల్లో మెగా ఆక్షన్‌ను నిర్వహించనున్నారు. వేలానికి 1574 మంది ఆటగాళ్లు తమ పేర్లను నమోదు చేసుకున్నారు.

ఇందులో 1165 మంది భారత క్రికెటర్లు ఉండగా, 409 మంది విదేశీ ప్లేయర్లు ఉన్నారు.

విదేశీ ప్లేయర్లలో 42 ఏళ్ల ఇంగ్లండ్ ఫాస్ట్ బౌలర్ జేమ్స్ అండర్సన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. అయితే ప్రతి ఫ్రాంచైజీ మరో మూడేళ్లు పాటు జట్టుకు సేవలు అందించే ఆటగాళ్లను, తమ వ్యూహాలకు తగ్గట్లుగా వేలంలోకి ఎంచుకోవాలని భావిస్తుంటుంది. అయితే ఐపీఎల్-2027 వరకు అండర్సన్ వయస్సు 45 ఏళ్లు అవుతుంది.

ఒక్క సీజన్ లేదా రెండు సీజన్ల కోసం అండర్సన్‌కు ధరను వెచ్చించాదమనుకుంటే.. అతను రూ.1.50 కోట్లు కనీస ధరతో వేలానికి వస్తున్నాడు. ఈ నేపథ్యంలో అండర్సన్ కోసం ఏ ఫ్రాంచైజీ అయినా ఆసక్తి చూపుతుందా లేదా అంచనాలకు భిన్నంగా అతను భారీ ధర పలుకుతాడా అనే ఆసక్తి అందరిలోనూ పెరిగింది. అయితే మెగా వేలంలో అండర్సన్‌ను చెన్నై సూపర్ కింగ్స్ సొంతం చేసుకుంటుందని ఇంగ్లండ్ మాజీ ప్లేయర్ మైకేల్ వాన్ అభిప్రాయపడ్డాడు.

"జేమ్స్ అండర్సన్‌ను చెన్నై సూపర్ కింగ్స్ సొంతం చేసుకుంటే, అందులో ఆశ్చర్యమేమి ఉండదు. తొలి ఓవర్లలో స్వింగ్‌ను ఉపయోగించే జట్టు సీఎస్కే. ఆ జట్టులో ఎప్పుడూ ఓ స్వింగ్ బౌలర్ ఉంటారు. శార్దూల్ ఠాకూర్ లేదా ఇతరత్రా బౌలర్లు జట్టులో ఉంటూనే ఉంటారు. అందుకే అండర్సన్‌ను సీఎస్కే దక్కించుకుంటే నాకేం ఆశ్చర్యంగా అనిపించదు" అని మైకేల్ వాన్ పేర్కొన్నాడు.

కాగా, జేమ్స్ అండర్సన్ ఇప్పటివరకు ఐపీఎల్‌లో అరంగేట్రం చేయలేదు. అంతర్జాతీయ క్రికెట్‌లో అరుదైన రికార్డులు సాధించిన అండర్సన్.. ఈ ఏడాది టెస్టులకూ గుడ్‌బై చెప్పాడు. అయితే ఐపీఎల్ మెగా వేలంలో తన పేరును నమోదు చేసుకోవడంపై అండర్సన్ ఇటీవల స్పందించాడు. తనకి మళ్లీ క్రికెట్ ఆడాలని ఉందని, అందుకే ఐపీఎల్ ఆక్షన్‌లో పాల్గొంటున్నాని తెలిపాడు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**